నేటి దినపత్రిక
సూర్య
17వ వసంతంలోకి...
అమరావతి
గురువారం 21 డిసెంబర్ 2023 పేజీలు 8

ఉచిత ఇసుక కేసులో

# తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఉచిత ఇసుక కేసులో తెదేపా అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో వాదనలు ముగిశాయి. ఉచిత ఇసుక విధానం వల్ల రాష్ట్ర ఖజానాకు నష్టం వాటిల్లిందనే ఆరోపణలతో చంద్రబాబుపై సీఐడీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. 2



యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు

# ‘ఆడుదాం ఆంధ్రా’

- ఆడుదాం ఆంధ్రా కోసం జాతీయ అకాడమీలు ఏర్పాటు
- పలు క్రీడా ఫ్రాంచైజీలతో ఏపీ ప్రభుత్వ అనుసంధానం
- మహిళల భాగస్వామ్యానికి ప్రాధాన్యత
- యువత కోసం నాణ్యమైన కిట్‌ల పంపిణీ
- పండుగలా నిర్వహణ కోసం జిల్లా కలెక్టర్లకు సీఎం జగన్ ఆదేశాలు

వివరాలు 2లో

సమున్నత మార్పునకు

# సంకేతం

గడపగడపకు- మన ప్రభుత్వం

ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు



నందిగామ, డిసెంబర్ 20, మేజర్ న్యూస్: పట్టణంలోని 16 వ వార్డులో “గడపగడపకు –మన ప్రభుత్వం” కార్యక్రమంలో భాగంగా బుధవారం గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్ లెట్‌లను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి, సంక్షేమ పథకాల మిగతా 3లో...

# పేద విద్యార్థులకు బాసటగా జగనన్న విదేశీ విద్యా దీవెన



విదేశీ విద్యా దీవెన కింద

## 42 మందికి నిధులు జమ

సివిల్ సర్వీసెస్ క్రింద నలుగురికి నిధులు జమ

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జగనన్న విదేశీ విద్యా దీవెన క్రింద జిల్లాకు చెందిన 42 మంది విద్యార్దులకు రూ.3 కోట్ల 67 లక్షల 78 వేల 275 రూపాయలు, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం క్రింద 4 గురు విద్యార్దులకు 4 లక్షల రూపాయలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి నేడు బటన్ నొక్కి నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిం దని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసిస్తున్న అర్హులైన 390 మంది మిగతా 2లో...

వైవిధ్య విద్యా పథకాలతో

## ప్రతిభకు ప్రోత్సాహం



జగనన్న విదేశీ విద్యా దీవెనతో పేదపిల్లల విదేశీ విద్య కల సాకారం

ఎన్‌టీఆర్ జిల్లాలో ఈ విడతలో 32 మంది విద్యార్ధులకు రూ. 3.23 కోట్ల ఆర్థిక సహాయం

ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు వివరాలు 2లో



కొత్తగా “జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం” పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి

కృష్ణాజిల్లాలో 24 మంది విద్యార్థులకు

విదేశీ విద్య కోసం రు.2.59కోట్లు విడుదల

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : పేద విద్యార్థులకు విదేశీ విద్య కలగా మిగిలిపోకుండా జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం బాసటగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. యుపిఎస్సి నిర్వహించు సివిల్ సర్వీసెస్ పరీక్షలలో ప్రిలిమ్స్ కు అర్హత సాధిస్తే లక్ష రూపాయలు, మెయిన్స్ అర్హత సాధిస్తే మరో 50 వేలు అందించే పథకం “జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం” పథకాన్ని ముఖ్యమంత్రి నూతనంగా ప్రారంభించారని అన్నారు. మిగతా 2లో

(మొదటిపేజీ తరువాయి)

## ఉచిత ఇసుక కేసులో తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు

ఈ కేసుకు సంబంధించి ముందస్తు బెయిల్ కోరుతూ చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్‌పై సీఐడీ, చంద్రబాబు తరపు న్యాయవాదుల వాదనలు ముగిశాయి. చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా, సీఐడీ తరపున ఏజీ శ్రీరామ్ వాదనలు వినిపించారు. ఇరువైపులా వాదనలు ముగియడంతో పిటిషన్‌పై తీర్పును ధర్మాసనం రిజర్వ్ చేసింది.

## వైవిధ్య విద్యా పథకాలతో ప్రతిభకు ప్రోత్సాహం

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విద్య ఔన్నత్యాన్ని దృష్టిలో ఉంచుకొని వైవిధ్య విద్యా పథకాలతో ప్రతిభను ప్రోత్సహిస్తోంది.. ఇందులో భాగంగా అమలుచేస్తున్న జగనన్న విదేశీ విద్యా దీవెన ద్వారా ఈ విడతలో 32 మందికి దాదాపు రూ. 3.23 కోట్ల మేర సహాయం అందుతోందని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. జగనన్న విదేశీ విద్యా దీవెన, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం పథకాల కింద లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని విడుదల చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు.. వివిధ శాఖల అధికారులు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, విద్యార్థుల తల్లిదండ్రులు వర్చువల్‌గా హాజరయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి బటన్ నొక్కి పథకాల ఆర్థిక సహాయాన్ని విడుదల చేసిన అనంతరం కలెక్టర్ ఢిల్లీరావు.. వివిధ శాఖల అధికారులు, కార్పొరేషన్ల ఛైర్మన్లు తదితరులతో కలిసి విద్యార్థుల తల్లిదండ్రులకు మెగా చెక్ అందజేశారు. అనంతరం కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ ఈ విడతలో జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం కింద ఆరుగురు ఎస్సీ విద్యార్థులకు రూ. 52,44,530బీ అయిదుగురు బీసీ విద్యార్థులకు రూ. 57,57,291బీ ఎనిమిది మంది ఈబీసీ విద్యార్థులకు రూ. 73,31,140బీ ఎనిమిది మంది కాపు విద్యార్థులకు రూ. 83,02,287బీ అయిదుగురు మైనారిటీ విద్యార్థులకు రూ. 56,40,733 మేర సహాయం అందినట్లు వివరించారు. విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పూర్వ ప్రాథమిక విద్య మొదలు విదేశాల్లోని టాప్ యూనివర్సిటీల్లో అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందుకోవడం వరకు వివిధ పథకాలను అమలుచేస్తోందన్నారు. జగనన్న అమ్మ ఒడి, జగనన్న విద్యా కానుక, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న విదేశీ విద్యా దీవెన తదితర పథకాలను విజయవంతంగా అమలుచేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతిభకు ఆర్థిక సమస్యలు అడ్డుకాకూడదనే ఉద్దేశంతో ఈ పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని అత్యున్నత గ్లోబల్ కెరీర్ అవకాశాలను అందుకోవాలన్నారు. భవిష్యత్తులో సమాజానికి తమ వంతుగా ఏదో ఒక విధంగా మంచి చేయాలని కలెక్టర్ ఢిల్లీరావు సూచించారు.

**అత్యున్నత స్థాయి విధానపర నిర్ణయాల్లో భాగస్వాములను చేసేందుకు:**

దేశంలో టాప్ కేడర్ సర్వీస్ అయిన సివిల్ సర్వీసెస్‌కు మన రాష్ట్రం నుంచి ఎక్కువ మంది ఎంపికయ్యేలా చేసి.. అత్యున్నత స్థాయి విధానపరమైన నిర్ణయాల్లో భాగస్వాములను చేయాలనే గొప్ప లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం పథకాన్ని అమలు చేస్తున్నట్లు కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ వర్గాల ప్రతిభావంతులు సివిల్స్ కలను సాకారం చేసుకునేందుకు వీలుగా ప్రిలిమ్స్ పాసైన వారికి రూ. లక్ష, మెయిన్స్ ఉత్తీర్ణులకు మరో రూ. 50 వేలు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ తీసుకునేందుకు, మెటీరియల్ సమకూర్చుకునేందుకు తదితరాలకు ఈ సహకారం దోహదం చేస్తుందన్నారు. ఇటీవల సివిల్స్ మెయిన్స్‌ను క్లియర్ చేసి.. వచ్చే ఫిబ్రవరి-మార్చిలో పర్సనాలిటీ టెస్ట్‌కు హాజరుకానున్న జిల్లాకు చెందిన ఆలపాటి గోపీనాథ్‌కు రూ. 50 వేలు సహాయం అందించినట్లు కలెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం సహాయంతో అమెరికాలోని జాన్ హాప్‌కిన్స్ యూనివర్సిటీ (క్యూఎస్ వరల్డ్ ర్యాంకింగ్ 23)లో కంప్యూటర్ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్సెస్ కోర్సు చేస్తున్న ఎన్‌టీఆర్ జిల్లాకు చెందిన షేక్ సనా ముతాహరున్నీసా వర్చువల్‌గా రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విద్యకు అత్యంత ప్రాధాన్యమిచ్చారని.. ఇప్పుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా విద్యకు ప్రాధాన్యమిస్తూ జగనన్న విద్యా దీవెన, జగనన్న విదేశీ విద్యా దీవెన తదితర పథకాలను అమలుచేస్తున్నారన్నారు. విదేశీ విద్యా దీవెన పథకం ద్వారా తమ కలను నిజం చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. బాగా చదువుకొని ఎదిగి భవిష్యత్తులో తప్పనిసరిగా సమాజానికి ఏదో ఒక రూపంలో సేవ చేయనున్నట్లు తెలిపారు. ఈ విద్యార్థినికి విడతల వారీగా రూ. కోటికి పైగా సహాయం అందుతుంది.కార్య కమంలో ఎస్సీ సంక్షేమం, సాధికారత అధికారి బి.విజయ భారతి, గిరిజన సంక్షేమ అధికారి ఎం.రుక్మాంగదయ్య, రాష్ట్ర కాపు సంక్షేమ, అభివృద్ధి సంస్థ ఛైర్మన్ అడపా శేషగిరి, భట్రాజ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ కూరపాటి గీతాంజలి దేవి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ టి.జమల పూర్ణమ్మ, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ తోలేటి శ్రీకాంత్, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ బండి శివశక్తి పుణ్యశీల, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు హాజరయ్యారు.

# యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు 'ఆడుదాం ఆంధ్రా'

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రాష్ట్రంలో మునుపెన్నడు జరగని క్రీడా సంబరాలను గ్రామ వార్డు సచివాలయాలనుంచి రాష్ట్ర స్థాయి క్రీడా వేదిక వరకు, యువతను క్రీడా రంగంలో సమున్నతంగా ప్రోత్సహిస్తూ మరింత మెరుగైన క్రీడా ప్రమాణాలను అందించేందుకు ఉద్దేశించిన క్రీడా మ హోత్సవమైన ఆడుదాం ఆంధ్రను విజయవంతం చేద్దామని సీఎం జగన్ యు వతకు పిలుపునిచ్చారు. బుధవారం తాడేపల్లిలో క్యాంప్ కార్యలయంలో సీఎం జగన్ కలెక్టర్లతో 'ఆడుదాం ఆంధ్ర' సమీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో క్రీడా మంత్రి ఆర్కే రోజా, మంత్రి బొత్స సత్యనారాయణ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్(శాప్) బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రభుత్వ కార్యదర్శి పీఎస్ ప్రద్యుమ్న, స్పోర్ట్స్ అథారిటీ వీసీ, ఎండీ ధ్యానచంద్ర హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు.

అంతేకాకుండా ఈ సమావేశానికి ఆడుదాం ఆంధ్ర బ్రాండ్ అంబాసిడర్లు పీవీ సింధు, జ్యోతి సురేఖ, అంబటి రాయుడు, కాదంబి శ్రీకాంత్, సాకేత్ మైనేని, షేక్ జాఫ్రిన్ హాజరు కావడం గమనార్హం. మరి ముఖ్యంగా చెన్నై సూపర్ కింగ్స్, ప్రైమ్ వాలీబాల్, ప్రో-కబ్బాడీ ప్రతిని ధులు కూడా సమావేశంలో వర్చువల్ గా పాల్గొన్నారు. ఈ క్రీడా టోర్నమెం ట్‌లలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని, బాలికలు క్రీడలపై ఆసక్తిని పెంపొందించేలా ప్రోత్సహించాలని సీఎం జగన్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. నాణ్యమైన కిట్‌లను పంపిణీ చేయ డం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక హక్కు అని సీఎం పేర్కొన్నారు. యువతకోసం ఈ కార్యక్రమాన్ని పండుగలా చేయాలని, ఆ తరహా అవగాహన కల్పించేలా అన్ని ప్రభావవంతమైన చర్యలు తీసుకుంటామని, జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో ఇది ప్రభావవంతంగా జరిగేలా వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని సీఎం సూచించారు.

**ఆడుదాం ఆంధ్రను ప్రతి ఏటా డిసెంబర్‌లో నిర్వహిస్తాం**

వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం డిసెంబర్‌లో నిర్వహించాలని యోచిస్తోందని సీఎం జగన్ తెలిపారు. ముఖ్యంగా ఆడుదాం ఆంధ్రను శాశ్వత కార్యక్రమంగా చేస్తామని, ప్రతి సంవత్సరం డిసెంబర్‌లో నిర్వహిస్తామని తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించటంలో, ప్రతి వ్యక్తి ఫిట్‌గా, చురుకుగా ఉండటంలో క్రీడల ప్రాముఖ్యతను అందరం తెలుసుకోవాలని సీఎం నొక్కి చెప్పారు. ఏపీకి చెందిన ప్రముఖ క్రీడాకారులతో సీఎం జగన్ మాట్లాడుతూ 'ఆడుదాం ఆంధ్రా వెనుక ఉన్న లక్ష్యం మరెన్నో పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్ రావాలి, అంబటి రాయుడు వంటి వారు ఆంధ్ర ప్రదేశ్ నుండి ఉద్భవించను న్నారు" అని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆడుదాం ఆంధ్ర కోసం 1.19 కోట్ల కు పైగా రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆడుదం ఆం ధ్రా క్రీడా పండుగను మెగా-హిట్‌గా మార్చడానికి సన్నద్ధమవుతోందని పేర్కొ న్నారు. దిగ్గజ చెన్నై సూపర్ కింగ్స్, ప్రో-కబడ్డీ, ప్రైమ్ వాలీబాల్, పీవీ సింధు, శ్రీకాంత్ కిదాంబితో సహా క్రీడా ఫ్రాంచైజీలతో రాష్ట్ర ప్రభుత్వం విజయవం తంగా సహకారాన్ని ఏర్పరచుకుందని తెలిపారు. అదనంగా, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్, ఆంధ్రా ఖో-ఖో అసో సియేషన్, ఆంధ్రా కబడ్డీ అసోసియేషన్, ఆంధ్రా వాలీబాల్ అసోసియేషన్ కూ డా రాష్ట్రంలోని ప్రతిభావంతులైన క్రీడాకారుల కోసం వేతుకుతున్నారని అన్నారు. ఇంతటి గొప్ప భాగస్వామ్యం మన రాష్ట్రంలోని అట్టడుగు స్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారికి అసమానమైన జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపును, అవకాశాలను అందించటమే లక్ష్యంగా పెట్టుకున్నామ్ని తెలిపారు.

**ఎంపిక ప్రక్రియ ఇలా..** ప్రతి సంస్థ నుండి ఫ్రాంచైజీ ప్రతినిధులు నియోజకవర్గం నుండి రాష్ట్ర స్థాయి వరకు జరిగే మ్యాచ్‌లను నిశితంగా పర్యవేక్షిస్తారు. అసాధారణమైన నైపుణ్యాలను ప్రదర్శించేవారిని, నిజమైన క్రీడాస్ఫూర్తి కలిగి ఉన్నవారిని, అట్టడుగున ఉన్న ప్రతిభావంతుల కోసం వారు చురుకుగా వెలికితీసే లక్ష్యంగా పని చేయబోతున్నారు. టాలెంట్ సెర్చ్ ఇనిషియేటివ్‌ని మెరుగుపరచ డానికి, ఆంధ్రప్రదేశ్‌కి చెందిన ఆడుదం ఆంధ్రా బ్రాండ్ అంబాసిడర్లు, ప్రసిద్ధ బ్యాడ్మింటన్ క్రీడాకారులు శ్రీకాంత్ కిదాంబి, పీవీ సింధు కూడా అసాధారణమైన బ్యాడ్మింటన్ క్రీడాకారులను గుర్తించి వారిని ఎదుగుదలకు సాయం చేయనున్నారు.

ప్రభుత్వం నిర్వహించిన 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా మహోత్స వానికి యువ ఔత్సాహికుల నుంచి విశేష స్పందన లభించింది. ప్రభుత్వం స్పోర్ట్స్ ఫెస్టివల్ కోసం రిజిస్ట్రేషన్ వ్యవధిని పొడిగించినందున, ఈ రోజు వరకు రిజిస్ట్రేషన్ కౌంట్ 1.19 కోట్లకు పెరిగింది, ఇది ఈవెంట్ కోసం విపరీతమైన ఆసక్తిని, ఉత్సాహాన్ని ప్రదర్శిస్తుంది. స్పోర్ట్స్ ఫ్రాంచైజీల అదనపు ప్రకటనతో ప్రతిభావంతుల కోసం చురుగ్గా స్కౌటింగ్ చేయడంతో, ఔత్సాహిక యువ క్రీడాకారులు ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి క్రీడా ఉత్సవంలో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించబడ్డారు.

# కృష్ణాజిల్లాలో 24 మంది విద్యార్థులకు విదేశీ విద్య కోసం రు.2.59కోట్లు విడుదల

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర ముఖ్యమంత్రి బుధవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి జగనన్న విదేశీ విద్యా దీవెన ఏడాది రెండో విడత నిధులు విడుదల కార్యక్రమంతో పాటు తొలిసారి నూతనంగా జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం కార్యక్రమం వర్చువల్‌గా ప్రారంభించగా, జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి కలెక్టరేట్ నుండి వీసీలో పాల్గొన్నారు. జిల్లాలో జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం క్రిం ద గత ఏడాది లబ్ధిదారులైన 18 మంది విద్యార్థులకు మూడో విడత రు.1,77,77,000తో పాటు 2023-24 సం.6 మంది విద్యార్థులకు 2వ విడత రు.81,59,000 కలిపి మొత్తం 24మంది విద్యార్థులకు రూ.2,59,36,000 విడుదల చేస్తూ నమూనా చెక్కు పంపిణీ గావించారు. సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో ప్రిలిమ్స్ లో అర్హత సాధించిన 8 మంది విద్యార్థులకు రూ.8 లక్షలు విడుదల చేస్తు కలెక్టర్ నమూనా చెక్కు పంపిణీ గావించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత విద్య కోసం విదేశాల్లో ఉత్తమ విశ్వవిద్యాలయాల్లో చదవాలిగే ప్రతిభ ఉండి పేదరికం కారణంగా చదువు కోలేని విద్యార్థులకు గరిష్టంగా రు.1.25 కోట్ల వరకు ఫీజు రియంబర్స్మెంట్ నాలుగు విడతల్లో ప్రభుత్వం జగనన్న విదేశీ విద్యా దీవెన క్రింద చెల్లిస్తుందని, ఇలాంటి పథకం దేశంలో ఎక్కడా లేదన్నారు. జగనన్న విదేశీ విద్య దీవెనలి పథకం లబ్ధిదారు ఉయ్యూరు మండలం సాయి పురం గ్రామానికి చెందిన రవిపూడి శ్రీకాంత్ విదేశాల్లో చదువుతామని తాను కలలో కూడా అను కోలేదని, ఆస్ట్రేలియాలో ఆర్‌ఎంఐటీ విశ్వవిద్యాలయం, బుందూరాలో మాస్టర్ ఆఫ్ ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ ఇంజనీరింగ్ కోర్స్ చేయడానికి కోర్స్ ఫీజు మొత్తం 62 లక్షలు కాగా, ప్రస్తుతం మొదటి విడత 15.53 లక్షలు జగనన్న మంజూరు చేశారని, విదేశీ విద్యను సాకారం చేసిన జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు.

**జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం పథకం లబ్ధిదారులు**

1) మత్తి రామ్ గోపాల్ (కే. కొత్తపాలెం, మోపిదేవి మండలం), 2) ఎర్రపోతుల భాను ప్రకాష్ (పామర్రు), 3) ముర్దా హరి విశాల్ చక్రవర్తి (గుడివాడ) లబ్ధిదారులు సివిల్ సర్వీసెస్ పరీక్షలకు ప్రభుత్వ ప్రోత్సాహకం వల్ల ఎక్కువమంది సివిల్ సర్వీసెస్ పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉంటుందని, తద్వారా పేద కుటుంబాల వారు కూడా ఉన్నత స్థాయిలో కెరీర్ ప్రారంభించే అవకాశం ఉంటుందని, ఇలాంటి పథకాన్ని మొట్టమొదటిసారిగా జగనన్న పెట్టారని, జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ మాడపాటి విజయలక్ష్మి, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ షేక్ షాహిద్ బాబు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఫణి ధూర్జటి, లబ్ధిదారులైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విదేశీ విద్యా దీవెన కింద 42 మందికి నిధులు జమ

(మొదటిపేజీ తరువాయి)

విద్యార్థులకు రూ.41.60 కోట్లను, సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన 95 మంది, వారిలో తిరిగి మెయిన్స్‌లో ఉత్తీర్ణత సాధించిన 11 మంది అభ్యర్థులకు ప్రోత్సాహకంగా రూ.100.50 లక్షలను మొత్తం రూ.42.60 కోట్లను ఆన్లైన్ విధానంలో వర్చువల్ గా బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేసిన కార్యక్రమంలో గుంటూరు కలక్టరేట్ లోని వీసి సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి, నగరపాలక సంస్థ మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు షేక్. మహమ్మద్ ముస్తఫా, కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, కృష్ణ బలిజ, పూసల సంక్షేమము, అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కోలా భవాని మణికంఠ, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ బాలవజ్ర బాబు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మీడియా వారితో మాట్లాడుతూ పేద ఎస్సీ, బీసి, ఈబిసి, మైనారిటీ, కాపు, ముస్లీం మైనారిటీ విద్యార్థులు విదేశీ విద్యను అభ్యసించేందుకు వీలు కల్పిస్తూ TOEFL/IELTS/GRE/GAMT పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించ వారికి ఇంజనీరింగ్, పీజీ కోర్సులు, పీహెచ్.డీ అండ్ ఎం బీబీఎస్ కోర్సులు అభ్యసించేందుకు జగనన్న విదేశీ విద్యా దీవెన అందించడం జరుగుతుందన్నారు. 2022-23, 2023 -24 ఆర్థిక సంవత్సరంలో క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ రాకింగ్స్, టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ రాకింగ్ పొందిన టాప్ 50 యూనివర్సిటీలలో 21 ఫ్యాకల్టీలలో ప్రవేశ పొందిన జిల్లాకు చెందిన 42 మందికి రూ.3 కోట్ల 67 లక్షల 78 వేల 275 రూపాయలు నేరుగా వారి ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. ఎస్సీ, బీసి, ముస్లీం మైనారిటీ విద్యార్థులకు రూ. 1 కోటి 25 లక్షలు వరకు, ఇతర విద్యార్థులకు రూ.1 కోటి వరకు ఫీజు రియంబర్స్ మెంట్ చేయడం జరుగుతుందని, వీటితో విమాన ఖర్చులు, వీసా ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందన్నారు. యూపీఎస్సీ ద్వారా నిర్వహించే ప్రిలిమ్స్ మెయిన్స్ పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు ఆర్థికంగా అండగా ఉండాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహక పథకం ప్రవేశపెట్టిందన్నారు. ప్రిలిమ్స్ లో అర్హత సాధించిన వారికి రూ. లక్ష, మెయిన్స్ లో అర్హత సాధించిన వారికి రూ. 50 వేలు చొప్పున నగదు ప్రోత్సాహకం అందించడం జరుగుతుందన్నారు. ఎక్కువ మంది ఐఏఎస్ లు, ఐపీఎస్ లు మన రాష్ట్రం నుండి ఎంపిక అవ్వలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయమన్నారు. రూ. 8 లక్షల వార్షికాదాయం ఉన్న వారందరికీ జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహక పథకం అందుతుందని వివరించారు. పది ఎకరాలు లేదా 25 ఎకరాలు మెట్ట భూమి లేదా రెండు కలిపి 25 ఎకరాలు వున్న వారు ఈ పథకానికి అర్హులన్నారు. జిల్లాలో 2023-24 సంవత్సరానికి జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం క్రింద 4 గురు విద్యార్థులకు రూ.4 లక్షలు నేరుగా వారి ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ శాఖ డీడీ మధుసూధన రావు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి ప్రభాకర రెడ్డి, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వనరుల సక్రమ సద్వినియోగంతోనే భవిష్యత్ తరాలకు వెలుగు




**గుడివాడ, మేజర్ న్యూస్:** వనరుల సక్రమ సద్వినియోగంతోనే భవిష్యత్ తరాలకు వెలుగులు పంచే అవకాశం ఉందని విద్యుత్ శాఖ డీఈఈ రామకృష్ణ పేర్కొన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల ముగింపును పురస్కరించుకొని డివిజన్ లోని విద్యుత్ ఉద్యోగులు అంతరించి పోతున్న ఇంధన వనరుల సక్రమ సద్వినియోగంపై పెద్దయెత్తున ర్యాలీ నిర్వహించారు.

## విద్యుత్ శాఖ అధ్వర్యంలో జాతీయ ఇందన పొదుపు వారోత్సవ ముగింపు ర్యాలీ

ఈ సందర్భంగా డీఈఈ మాట్లాడుతూ ఇందన వనరుల సక్రమ సద్వినియోగంపై ఏటా డిసెంబర్ 14 నుంచి 20వరకు జాతీయ ఇందన పొదుపు వారోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. విద్యుత్ ఉత్పత్తికి బొగ్గు, నీరు, ఆయిల్, ఇతర వనరులను పెద్దయెత్తున వినియోగించాల్సి వస్తుందన్నారు. ఒకానొక దశలో ఈ వనరులు కరిగిపోతే భవిష్యత్ అందకారం అవడం ఖాయమన్నారు. ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పొదుపుగా విద్యుత్ వినియోగం చేయాలన్నారు. సహజ వనరులు అంతరించి పోకుండా చూస్తేనే భవిష్యత్ తరాలకు వెలుగులు పంచే వీలుంటుందన్నారు. ఎల్ఈడీ బల్బుల వినియోగం, అవసరం లేనప్పుడు ఫ్యాన్లు, లైట్లు, ఇతర వస్తువుల వినియోగాన్ని మానుకోవాలని సూచించారు. బైపాస్ రోడ్డులోని విద్యుత్ శాఖ కార్యాలయం నుంచి సిబ్బంది ప్లకార్డులు చేతబట్టి ర్యాలీగా వచ్చి నెహ్రూ చౌక్ వద్ద అవగాహన ప్రదర్శన నిర్వహించారు.

## కాపీరైట్ ఉల్లంఘన కేసుల్లో పీపీఎల్ ఇండియాకు గణనీయమైన విజయాన్ని అందించిన ఢిల్లీ హైకోర్టు

**విజయవాడ, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ :** కొత్త ఏడాది,క్రిస్మస్ వేడుకల సందర్భంగా, ఫోనోగ్రాఫిక్పెర్ఫార్మెన్స్ లిమిటెడ్ (పీపీఎల్ ఇండియా) 70 లక్షల పాటల విస్తృతమైన కేటలాగ్‌నురక్షించేందుకు సిద్ధమైంది. దానికి కారణం... కాపీరైట్ ఉల్లంఘనకు వ్యతిరేకంగా ఢిల్లీహైకోర్టు అద్భుతమైన నిర్ణయాన్ని అందించింది. దీనివల్ల, అవసరమైన లైసెన్స్ లేకుండా పీపీఎల్ కు సంబంధించిన కాపీరైట్పాటలను ప్లే చేసే అవకాశం ఉండదు. కాపీరైట్ మ్యూజిక్ రంగంలో పీపీఎల్ ఇండియా 80 ఏళ్లుగా సేవలుఅందిస్తోంది. ఇంకా చెప్పాలంటే ప్రజా ప్రదర్శన హక్కులను పర్యవేక్షిస్తూ పవర్ హౌస్లాంటి సేవలు అందిస్తుంది పీపీఎల్ ఇండియా. అంతేకాకుండా ఈ సంస్థకు ట్-సిరీస్, సరిగమ, సోనీ మ్యూజిక్, యూనివర్సల్ మ్యూజిక్, వార్నర్ మ్యూజిక్, టైమ్స్ మ్యూజిక్ వంటి పరిశ్రమల దిగ్గజాలతో సహా 400o మ్యూజిక్ లేబుల్‌లచే కేటాయించబడిన స్పీడ్ రికార్డ్లు, పాటల శ్రేణిని నిర్వహిస్తోంది. గౌరవనీయమైన ఢిల్లీహైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పులు పీపీఎల్ ఇండియాకు భారతదేశానికి అద్భుతమైన ప్రయోజనకారిగా ఉపయోగపడుతున్నాయి. ప్రత్యేకంగా వన్8 కమ్యూన్ (విరాట్ కోహ్లీ యాజమాన్యం), టిమ్ హోర్టన్స్, ఆఫ్రోటెనిక్స్, యునికార్న్, గోలా, సిజ్లర్, ఎస్టీఆర్ 8అప్ హాస్పిటాలిటీ(డ్యూటీ ఫ్రీ, సాసీ ఆస్కార్, టూ ఇండియన్ మొదలైన బ్రాండ్‌లు) లాంటి ప్రముఖసంస్థలు కాపీరైట్ చేయబడిన సౌండ్ రికార్డింగ్‌లను అనధికారికంగా ఉపయోగించకుండా ఉండేందుకు ఉపయోగపడుతున్నాయి. చట్టాలను ఉల్లంఘించే సంస్థలకు వ్యతిరేకంగా నిషేధాజ్ఞలను జారీ చేయడం ద్వారా భారతదేశంలోని వివిధ న్యాయస్థానాలు పీపీఎల్ ఇండియాకు మద్దతునిస్తున్నాయి. అంతేకాకుండా చండీగడ్ డీజే అసోసియేషన్ తప్పుదోవ పట్టించే ప్రచారాలను కూడా ఢిల్లీహైకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఈ సంస్థ పీపీఎల్ ఇండియా నుంచి లైసెన్స్‌లనుపొందకుండా కాపీరైట్ సంగీతాన్ని ఉపయోగించుకునేందుకు ప్రయత్నించాయి. న్యాయస్థానంఅలాంటి సంఘాలను నిస్సందేహంగా నిరోధించింది. పీపీఎల్ తన విస్తృతమైన సంగీత కచేరీలయొక్క చట్టబద్ధమైన ఉపయోగం కోసం లైసెన్స్‌లను జారీ చేసే హక్కును పునరుద్ఘాటించింది. కంపెనీని సంప్రదించిన తర్వాత, కాపీరైట్ హోల్డర్ల హక్కులను కాపాడడంలో,, క్రియేటర్స్ కు న్యాయమైన పరిహారం అందేలా చేయడంలో ఢిల్లీ హైకోర్టు ఇచ్చినతిరుగులేని మద్దతుకు పీపీఎల్ ఇండియా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. ఈఅద్భుతమైన తీర్పు సంగీత పరిశ్రమలో మేధో సంపత్తి హక్కులను గౌరవించడం యొక్క ప్రాముఖ్యతను బలపరుస్తాయి.

## సీఎం జగన్‌కి ఎమ్మెల్సీ అరుణ్ జన్మదిన శుభాకాంక్షలు



**నందిగామ, డిసెంబర్ 20, మేజర్ న్యూస్:** అమరావతి లోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డిని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వెయ్యేళ్ళు వర్ధిల్లి.. ఈ రాష్ట్రాన్ని మరింత ముందుకు నడపాలని.. ప్రతి పేదవాడి ఇంట్లో చిరునవ్వులు చిందేలా పాలన చేస్తున్న వైయస్ జగన్ అన్నతో పదేళ్ల ప్రయాణం మర్చిపోలేని అనుభూతిని.. ఆత్మీయతను పొందామన్నారు. నిండు నూరేళ్లు ఆయన సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## మూత బడిన మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం



**పెడన, మేజర్ న్యూస్ :** సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులు సమిలోకి వెళ్ళటంతో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం మూతపడింది. ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపిస్తూ ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు బుధవారం సమ్మెలోకి దిగి సమ్మె కొనసాగించడంతో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ఉద్యోగులు ఎవరు లేకపోవడంతో కార్యాలయ తాళం కూడా తీసే నాధుడే లేక మూతపడింది. దీంతో ఆ కార్యాలయంలో పనులు పూర్తిగా స్తంభించడం వల్ల పలువురు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు వెంటనే ఉద్యోగాల సమస్యలు పరిష్కరించి కార్యాలయం తెరిచేలా చూడాలని కోరుతున్నారు.

# నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**జగ్గయ్యపేట డిసెంబర్ 20 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో స్పందించి కరువును అంచనా వేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించింది. కరువు పరిస్థితులను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శించిందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి వి ఆంజనేయుల్ను అన్నారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో బుధవారం తుపాన్ వల్ల నష్టపోయిన రైతులు, కౌలు రైతులకు నష్టపరిహారం అందించాలని కోరుతూ గ్రామ కార్యదర్శి సిహెచ్ నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ కరువు పరిస్థితులను అంచనా వేయటంలోనూ, వర్షాభావ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక రూపొందించి అమలు చేయడంలోనూ, కరువు సహాయక చర్యలు చేపట్టడంలోనూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణి కారణంగా రాష్ట్రంలో రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు తీవ్రమైన ఆందోళనతో ఉన్నారు. రైతులు, కౌలు రైతులు పంటలను బట్టి ఒక్కొక్క ఎకరాకు 25 వేల నుండి 50 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టారు. వ్యవసాయ పెట్టుబడి కారణంగా రైతాంగం అప్పుల ఊబిలోకి నెట్టి వేయబడ్డారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం స్పందించి ఉదారంగా రైతులు, కౌలు రైతులను ఆదుకోవాలి. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంటలను బట్టి రైతులు, కౌలు రైతులను గుర్తించి భూయజమానులకు కాకుండా కౌలు రైతులకు నష్టపరిహారం వచ్చేలాగా చర్యలు



తీసుకోవాలి. వ్యవసాయ కార్మికులు ఉపాధి లేక వలస వెళ్లారు. వలసల నివారణకు మా గ్రామంలోనే కుటుంబానికి రెండు వందల రోజులు చొప్పున ఉపాధి పనులు కల్పించాలి. రోజుకు 600 రూపాయలు వేతనం వచ్చేలా నిర్ణయించి కూలి అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌడ్ రైస్ సంఘం మండల కార్యదర్శి దంతాల వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోటా కృష్ణ, రైట్కుతు సంఘం నాయకులు కె లింగారావు, సిఐటియు నాయకులు షేక్ గౌస్ మియా, కే ఆదినారాయణ, ఎం శ్రీను, గడ్డం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమున్నత మార్పునకు సంకేతం

### గడపగడపకు- మన ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)



అమలు తీరుకు సంబంధించి ప్రతి ఒక్కరినీ కలిసేందుకు, వారి యోగ క్షేమాలతో పాటు ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుండి అందుతున్న ఆర్థిక ప్రయోజనాలను వివరిచేందుకే గడపగడపకు –మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. వారికి వివిధ పథకాల కింద అందుతున్న లబ్ధిని సవివరంగా చెప్పి, ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక లబ్ధిని వినియోగించుకుని, సమాజంలో గౌరవంగా బతకాలని, అవినీతి,లంచగొండి తనంకు ఆస్కారం లేని తమ ప్రభుత్వాన్ని మరోసారి దీవించాలని కోరారు. అదేవిధంగా పథకాలు అందుకున్న వారంతా వీటి అమలు వెనుక ఉన్న మంచి ఆలోచనను, సామాజిక దృక్పథం, ప్రయోజనాన్ని గుర్తించాలని విన్నవించారు. గత తెలుగుదేశ ప్రభుత్వ కాలంలో సంక్షేమ పథకాలు ఆదుకోవాలి అంటే పెత్తందారులు ఉండేవారు. మధ్యవర్తులు ఉండేవారు. ఇపుడు ఆ పరిస్థితి లేదు. ఇదీ అసలైన మార్పు అంటే.. ! బలహీనుడు, నిస్సహాయుడు దర్జాగా ఉన్నాడు. రాజ్యాంగ స్ఫూర్తి అమలులో భాగంగా సంక్షేమ పథకాలను వర్తింపజేస్తున్నామన్నారు. పేద వారి కోసం అమలు చేస్తున్న పథకాలను, సంబంధిత వర్గాలు వినియోగించుకుని, సమున్నత రీతిలో సమాజంలో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, మున్సిపల్ కమిషనర్ జయరాం,, వైస్ చైర్మన్, ఏఈ, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అచ్చి పెద్ద బాబు, అచ్చి చిన్న బాబు,, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల ఏర్పాట్లు భేష్

### జిల్లా అధికార యంత్రాంగానికి క్రిస్టియన్ మత పెద్దలు, క్రిస్టియన్ సోదరసోదరీమణుల ప్రశంస.

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో అత్యంత ఘనంగా జరిగి, విజయవంతంగా ముగిసిన సెమీ క్రిస్మస్ వేడుకలకు చేసిన ఏర్పాట్లు భేష్ అంటూ క్రిస్టియన్ మతపెద్దలు, క్రిస్టియన్ సోదర సోదరీమణులు ప్రశంసించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు నేతృత్వంలో జిల్లా అధికార యంత్రాంగం చేసిన పటిష్ట ఏర్పాట్లు చాలా బాగున్నాయంటూ బిషప్ జాషువా అదానీ, హనోక్, దయానిధి, అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్ కమ్యూనిటీ ప్రతినిధులు ఎం.బుజ్జిబాబు, రెవ్ కరుణానిధి, రెవ్ ఎస్.శ్రవణ్ కుమార్, యు.ఇస్రాయెల్ తదితరులు ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి చర్చి ఫాదర్లు, క్రైస్తవ మత పెద్దలు, క్రైస్తవ సోదర సోదరీమణులు వేలాదిగా వచ్చినప్పటికీ ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా వేడుకలు ప్రశాంతంగా, విజయవంతంగా జరగడంలో వివిధ శాఖల అధికారులు కీలక పాత్ర పోషించారు. ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం, సీటింగ్ అరేంజ్మెంట్, భారీ బందోబస్తు, ప్రణాళికాయుత ట్రాఫిక్ మళ్లింపు, తాత్కాలిక వైద్య శిబిరాలు, అతిథులకు అల్పాహారం తదితరాలతో పాటు కేక్ కటింగ్, క్యాండిల్ లైట్ సర్వీస్ తదితర కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు చేసిన ఏర్పాట్లు ప్రశంసలు అందుకున్నాయి. ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి బాధ్యతలు అప్పగించడం వల్ల ఏర్పాట్లు లోటుపాట్లు లేకుండా జరిగాయి. జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పాటు నగర పోలీస్ కమిషనర్ క్రాంతి రానా టాటా, రెవెన్యూ, పోలీస్, విజయవాడ నగర పాలక సంస్థ, మైనారిటీ తదితర శాఖల అధికారులు చేసిన కృషి ఫలితంగా వేడుకలు ఘనంగా ముగిశాయి. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డిల్లీరావు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో తాపీ మేస్త్రి సుబ్బారావు మృతి



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ నాగవరప్పాడులోని ఫెలికాన్ ఆసుపత్రి వద్ద ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నారు తాపీ మేస్త్రి సుబ్బారావు బుదవారం మృతిచెందారు. అతని సన్నిహితుడు దారం నాగరాజుతో కలిసి సుబ్బారావు బైక్ పై ప్రయాణిస్తూ ప్రమాదానికి గురయ్యారు. ఇద్దరికీ బలమైన గాయలవడంతో మెరుగైన వైద్యం కోసం గుడివాడ ఏరియా ఆసుపత్రి నుంచి వీరిని విజయవాడకు తరలించారు. తలకు బలమైన గాయాలు తగలడంతో సుబ్బారావు కోమాలోకి వెళ్ళాడు. నాగరాజు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు ధృవీకరించారు. పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. ఈ విషయమై పట్టణ పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



అంగన్వాడీల నిరసనలో భాగంగా వంట వార్పు



**నందిగామ, డిసెంబర్ 20, మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల సమ్మెలో భాగంగా నందిగామ లో 9 వ రోజు వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సి హెచ్ శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి వి ఆంజనేయులు, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా లక్ష మూడువేల మంది అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఉన్నారని. అందరూ ఈ సమ్మెలో పాల్గొంటున్నారు. ప్రభుత్వం దిగివచ్చేంత వరకు పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కనీస వేతనం 26,000 ఇవ్వాలని సమస్యల తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కట్టారపు గోపాల్, సీనియర్ న్యాయవాది ఎక్కిరాల హనుమంతరావు,కరి వెంకటేశ్వరరావు, వేల్పుల ఏసోబు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు కొల్లి సరళ, సుజాత, లక్ష్మి, వెంకట్రావమ్మ మహాలక్ష్మి,వేణు,ఖాచ్చయిని, తదితరులు నాయకత్వం వహించారు.

## సమరసత సేవా ఫౌండేషన్ హిందూ సమ్మేళనం



**గన్నవరం, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ :** ప్రపంచ శాంతిని కోరుకునే హిందూ ధర్మం విశ్వజననీయం అని పూజ్య శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామీజీ తను అనుగ్రహ భాషణలో అన్నారు. సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న హిందూ సమ్మేళనం లో భాగంగా గన్నవరం సబ్ డివిజన్, మండలాల తరపున హిందూ సమ్మేళ కార్యక్రమం బుధవారం మండలంలోని కొత్తపేట రోటరీ క్లబ్( కళ్యాణ మండపం) ప్రాంగణంలో నిర్వహించారు. శ్రీ భరత్ కుమార్ జీ. సహ క్షేత్ర ప్రచారక్( ఆంధ్ర తెలంగాణ కర్ణాటక ) అధ్యక్షతన జరిగిన సభలో గన్నవరం భువనేశ్వరి పీఠాధిపతులు పూజ్య శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామీజీ అనుగ్రహభాషణ చేశారు. అనంతరం అయోధ్య నుండి వచ్చిన అక్షింతలు స్పర్శ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలన, భజన,సంకీర్తన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిగురుపాటి కుమార్ స్వామి, గన్నవరం మండల కన్వీనర్ వెలుగంటి శివాజీ, జిల్లాధర్మ ప్రచారక్ జయశంకర్, గన్నవరం సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ యడవల్లి పాండురంగారావు, సహ కన్వీనర్ దాసరి శ్రీనివాసరావు (ట్రైలర్), తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రావి పుట్టిన రోజు వేడుకలు




**గుడివాడ, మేజర్ న్యూస్:** టీడీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలను ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ పట్టణ అధ్యక్షులు దింట్యాల రాంబాబు నేతృత్వంలో జరిగిన ఈ వేడుకల్లో కేకుకట్ చేసి అందరికీ పంచారు. రావికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో పట్టణ మహిళా అధ్యక్ష, కార్యదర్శులు యార్లగడ్డ సుధారాణి, గొర్ల శ్రీలక్ష్మి, నాగరాజు, మణీశ్వరారావు, డేవిడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూహక్కుల చట్టం - 2023 వలన ప్రజల ఆస్తులకు రక్షణ ఉండదు

## న్యాయవాదుల సంఘం



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** భూహక్కుల చట్టం 2023 ను వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ మచిలీపట్నం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రధాన గేటు ముందు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. న్యాయవాదులు సంఘం అధ్యక్షుడు, తుంగల హరిబాబు, ప్రధాన కార్యదర్శి, కొట్టే రఘురాం, న్యాయవాదుల సంఘం మాజీ అధ్యక్షులు, లంకిశెట్టి బాలాజీ, పుప్పాల ప్రసాద్, న్యాయవాదులు, బూరగడ్డ అశోక్ కుమార్, కేజే భాగ్యరాజ్, జీవీఎల్ నరసింహారావు, కూనపు రెడ్డి శ్రీనివాస్, న్యాయవాదుల గుమస్తాల సంఘం ప్రధాన కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్, జెవి నాగరాజు, టీవీ రామాంజనేయులు తదితరులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. వారికి మద్దతుగా, ప్రముఖ వైద్యులు, డాక్టర్ బి ధన్వంతరి ఆచార్య, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్, తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు, చిత్తజల్లు నాగరాము, డి సుధాకర్, దేవరపల్లి అనిత, వాలిశెట్టి తిరుమలరావు, మిరియాల రామకృష్ణ లతోపాటుగా పలువురు పట్టణ ప్రముఖులు న్యాయవాదుల రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు. పలువురు పట్టణ ప్రముఖులు, పలువురు న్యాయవాదులు, కార్పొరేటర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూహక్కుల చట్టం -2023 ను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ రాష్ట్రంలోని పలువురు న్యాయవాదులు రిలే నిరాహారదీక్షల శిబిరాన్ని రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో నిర్వహిస్తున్నారు అన్నారు. భూమి కి సంబంధించిన సివిల్ వివాదాలను ఇప్పటివరకు సివిల్ కోర్టులు విచారించి, తీర్పులు చెప్పేవి. అయితే భూ సంభందిత కేసులు సివిల్ కోర్టులల్లో ఎక్కువ కాలం పెండింగ్ లో ఉంటున్నాయనే కారణంగా, వీటి సత్వర పరిష్కారం కోసం అని రాష్ట్ర ప్రభుత్వం భూహక్కుల చట్టం 2023 ను తీసుకొచ్చింది. ఈ చట్టం లోపభూయిష్టంగా ఉంది. ఈ చట్టం వలన అస్తి రక్షణ హక్కు సామాన్యుడి నుండి తీసివేశారు. ఈ చట్టం ప్రకారం భూవివాదాల పై సివిల్ కోర్టులకు వెళ్లే అధికారం ఉండదు అని అన్నారు. భూవివాదాల పై సివిల్ కోర్టులకు బదులు,రాష్ట్ర ప్రభుత్వంచే నియమించబడ్డ టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ కు దరఖాస్తు చేసుకోవాలి. వారు ఇచ్చే ఆదేశాలు నచ్చక పోతే లాండ్ టైటలింగ్ అప్పిలెట్ అధికారికి ఆపిల్ చేసుకోవలసి ఉంటుంది. భూ వివాదాల పరిష్కారం బాధ్యత రెవిన్యూ యంత్రాంగ చేతిలో పెట్టడం వలన ప్రజలకు మేలు కంటే కీడే ఎక్కువ అన్నారు. ఈ చట్టాన్ని అడ్డుపెట్టుకొని అధికార పార్టీ నాయకులు తమకు ఇష్టంలేని వారిని ఇబ్బందిపెట్టే అవకాశం ఉంది. ఈ చట్టం వలన ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోతుంది అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే ఈ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, ఈ చట్టానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తున్న రాష్ట్రంలోని న్యాయవాదులకు పలువురు పట్టణ ప్రముఖులు, టిడిపి కార్పొరేటర్లు సంపూర్ణ మద్దతు తెలియచేస్తున్నాము అన్నారు.

# అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బిక్షాటన





**జగ్గయ్యపేట డిసెంబర్ 20 మేజర్ న్యూస్ :** అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే సమస్య పరిష్కారం చేయకుండా అంగన్వాడీ స్కూల్ తాళాలు పగలగొట్టడం అంటే వైఎస్సార్ ప్రభుత్వ ద్వంద నీతికి నిదర్శనమని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చేస్తున్న సమ్మె బుధవారం 9వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా అంగన్వాడీలు బిక్షటన కార్యక్రమం తాహాసిల్దార్ కార్యాలయం నుండి బలుసుపాడు రోడ్డు వరకు నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు వివిధ ప్రజా సంఘం నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పి వి ఆంజనేయులు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకుండా వైసిపి ప్రభుత్వం పలు అంగన్వాడీ స్కూల్ తాళాలు పగలగొట్టడం, బెదిరింపులు, కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేలు, గ్రాడ్యుటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు ఇవ్వాలని, సగం పెన్షన్ గా ఇవ్వాలని, మెడికల్ లీవ్స్ అమలు చేయాలని, పెండింగ్ ఇంటి అద్దె,టిఏ డిఏ తక్షణమే ఇవ్వాలని, వేసవి శెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ జరిగే నిరవధిక సమ్మె చేస్తుంటే చర్చల ప్రక్రియ జరపకుండా రాష్ట్ర వైసిపి ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్స్ పై కక్ష సాధింపు చర్యలు తీసుకోవటం సిగ్గు చేటు అని దుయ్యబట్టారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కె లింగారావు, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి దంతాల వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోటా కృష్ణ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాము, చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధ్యక్ష , కార్యదర్శులు అంజమ్మ, మదుకుమారి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు సువర్చల, విశాలాక్షి, రత్నకుమారి, మేరీ నాగచంద్రిక, జానమ్మ, ఉమారణి, లీలామని, శేఖరాణి తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్య బ్యాంకులకు ధీటుగా కృష్ణ బ్యాంకు సేవలు





**మొవ్వ మేజర్ న్యూస్:** వాణిజ్య బ్యాంకులకు దీటుగా కృష్ణ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ రైతులతోపాటు, ఖాతాదారులకు అత్యున్నత సేవలు అందిస్తూ దేశంలోనే గుర్తింపు లభించిందని కేడీసీసీ బ్యాంకు చైర్పర్సన్ తాతినేని. పద్మావతి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కూచిపూడి పిఎసిఎస్ భవనాన్ని స్థానిక శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ తో కలిసి పద్మావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ వాణిజ్య బ్యాంకులకు దీటుగా కేడీసీసీ బ్యాంకు అన్ని రంగాల్లో ఖాతాదాలకు రైతులకు అత్యుత్తమ సేవలు అందిస్తుందన్నారు. కేడీసీసీ బ్యాంకు ద్వారా విదేశీ విద్య, వాహనాల కొనుగోలు వ్యాపార రుణాలు రైతు నేస్తం కర్షకమిత్ర చిరు వ్యాపారులకు రుణాలు, డ్వాక్రా సంఘాలకు రుణాలు అందించడంలో ముందుందన్నారు. సహకార సంఘాలను బలోపేతం చేసి రైతులకు మరింత మెరుగైన సేవలు అందించడంలో కృష్ణ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎల్లప్పుడూ రైతుకు అండగా ఉంటుందని పద్మావతి అన్నారు. స్థానిక శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ మాట్లాడుతూ రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఇటీవల తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పంట నష్టం అంచనా వేసి నష్టపరిహారం అందించేందుకు సన్నద్ధం అవుతుందన్నారు. రైతులు అధైర్య పడవద్దని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర రైతాంగాన్ని అన్ని విధాలా ఆదుకుంటారని అనిల్ కుమార్ భరోసా ఇచ్చారు. కూచిపూడి పిఎసిఎస్ చైర్ పర్సన్ కైలే శ్రీవల్లి అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంభోత్సవ సభలో ఎంపీపీ కే ఇందిరా జెడ్పిటిసి సభ్యులు ఆర్ పార్వతి కూచిపూడి పెదపూడి యద్దనపూడి సర్పంచులు విజయలక్ష్మి, రజిని, బాలకృష్ణ పలువురు నేతలు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలో మౌలిక వసతుల ఏర్పాటు



**కంచికచర్ల డిసెంబర్ 20 మేజర్ న్యూస్ :** జగనన్న కాలనీలో మౌలిక వసతులు పునరుద్ధరిస్తున్నామని ఎంపీపీ మలక్ బషీర్ తెలిపారు. మండలంలోని పెండ్యాల గ్రామంలో జగనన్న కాలనీ ఇంటి నిర్మాణం పనులను ఎంపీపీ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు ఇల్లు నిర్మాణాలు చేపట్టి సొంతింటి కలను నెరవేర్చుకోవాలని అన్నారు. మౌలిక వసతుల కల్పనకై లబ్ధిదారులు ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అన్నారు. వెంటనే వారు స్పందించి అధికారుల తో పెండ్యాల జగనన్న కాలనీ సమస్యల గురించి చర్చించి తక్షణమే మౌనిక వసతులను కల్పించాల్సిందిగా ఆదేశించారు. దీంతో కాలనీలో బోర్లు, రహదారులను పరిశీలించి కంపచెట్ల తొలగింపు పనులు జెసిపి సహాయంతో చేపట్టడం జరిగిందన్నారు. జగనన్న కాలనీలో పేదలకు 610 ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందని వాటిలో కొంతమంది గృహప్రవేశాలు చేసి నివాసం ఉంటున్నారని, కొన్ని గృహాలు పైకప్పు వరకు, కొన్ని గృహాలు బేస్ మెంట్ లో ఉన్నాయన్నారు. లబ్ధిదారులు ప్రతి ఒక్కరు తమ ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని ఎంపీపీ పిలుపునిచ్చారు. ఇళ్ల స్థలాలు పొందినటువంటి లబ్ధిదారులు మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతులు కల్పించి నీటి సౌకర్యం కల్పించే విధంగా బోర్లతో పాటు చిన్నపాటి ట్యాంకులు ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని సౌకర్యాలు ప్రభుత్వం నుండి ఏర్పాటు చేయడం జరుగుతుందని, తక్షణమే మిగిలిన పనులు ప్రారంభించుకోవాలని లబ్ధిదారులకు ఎంపీపీ సూచించారు.



# శ్రీ పైడమ్మ తల్లి జాతర మహోత్సవాల్లో భక్తులకు ఉచిత దర్శనం ఉండాలి

**పెడన మేజర్ న్యూస్ :** ఈనెల 26 నుండి పెడన పట్టణ, పరిసర ప్రాంత గ్రామ ప్రజల ఇలవేల్పు గ్రామ దేవత శ్రీ పైడమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తులకు అమ్మవారి ఉచిత దర్శనాన్ని తప్పక ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు విశ్వహిందూ పరిషత్, బిజెపి బజరంగ్దళ్ సభ్యులు ఆలయ కార్య నిర్వహణ అధికారిని కోరారు. ఈ మేరకు వారు ఆలయ కార్య నిర్వహణ అధికారికి ఒక వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ గ్రామదేవత శ్రీ పైడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఈనెల 26 నుండి 11 రోజులు అంగరంగ వైభవంగా పెడన పట్టణంలో జరుగుతాయని ఈ జాతర మహోత్సవాలలో లక్షలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి చుట్టుపక్కల నియోజకవర్గం, గ్రామాల నుండి భారీగా తరలి వస్తారని అన్నారు.ఈ నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకునేందుకు ఉచిత దర్శనం కూడా తప్పక ఉండాలి అని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు



తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు కూనపరెడ్డి రంగయ్య, బజరంగ్దళ్ సభ్యులు నాదెండ్ల కోటేశ్వరరావు, బిజెపి పార్టీ తరపున గుప్త,నక్కిన సోమేశ్వరరావు,లీలాప్రసాద్, నాని, తదితరులు ఉన్నారు.



## మైత్రీ ఫౌండేషన్ 10 వేలు ఆర్థిక సాయం

**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** స్థానిక నిజాంపేట ఏరియాలో నివసిస్తున్న ఒక మహిళకి వివాహం అయి ఏడు సంవత్సరాలు అవుతుంది. ఇద్దరు పిల్లలు. భర్త చెడు వ్యసనాలకు లోనై కుటుంబాన్ని పట్టించుకోకపోవడమే కాకుండా బాధిత మహిళను, పిల్లలని కూడా వదిలి వదిలివెళ్లిపోవడం జరిగింది. స్కూల్ ఫీజులు కట్టలేకపోవడం కారణంగా పిల్లలు కూడా ఇంటివద్దనే ఉంటున్నారు. ఇల్లు కూడా గడవక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఆ మహిళ కుటుంబానికి మైత్రీ ఫౌండేషన్ ద్వారా 10,000 ఆర్థిక సాయం, నిత్యావసర సరుకులను అందజశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కె.వేణు కుమార్,ఉపద్యక్షులు గంగయ్య నాయుడు, కార్యదర్శి రాధాకృష్ణ సభ్యులు చెంచయ్య, రమేశ్, నాగ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్స్‌కి ఏదో చేశామనే ప్రచారం చేయబోతున్నారు



## టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు స్వామి దాస్

**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్:** క్రిస్టియన్స్ ని మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి ఎన్నికల దగ్గర పడటంతో క్రిస్టియన్స్ కి పెద్ద ఎత్తున వైసిపి ప్రభుత్వం ఏదో చేసిందని ప్రచారం చేయబోతోందని తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు స్వామి దాస్ తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కేసినేని శివనాథ (చిన్ని) కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో స్వామి దాస్ మాట్లాడుతూ క్రిస్టియన్స్ ని మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి ఎన్నికల దగ్గర పడటంతో క్రిస్టియన్స్ కి పెద్ద ఎత్తున వైసిపి ప్రభుత్వం ఏదో చేసిందని, ఈ మాటలు నమ్మే పరిస్థితి నేడు లేదని, ఈ విషయాన్ని జగన్ మోహన్ రెడ్డి గుర్తుపెట్టుకోవాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో చర్చలను కూలుస్తూ, నాలుగు సంవత్సరాల పది నెలలుగా ఒక దైవ సేవకులు పాస్టర్స్ తో చర్చించని ముఖ్యమంత్రి, వైసీపీ ప్రభుత్వం ఎలక్షన్స్ కి ముందు సెమీ క్రిస్మస్ పేరుతో పెద్ద ఎత్తున ఇందిరాగాంధీ స్టేడియంలో సంబరాలు చేస్తూ, దళితులు క్రిస్టియన్లు అందరూ నా వైపే ఉన్నారని నమ్మబలికే ప్రయత్నం చేస్తున్నాడని ఆయన విమర్శించారు.ఈ నాలుగు సంవత్సరాలుగా క్రిస్టియన్ సమస్యల గురించి మాట్లాడడానికి సమయం లేని ఈ ముఖ్యమంత్రి కి, వైసీపీ ప్రభుత్వానికి నేడు మాత్రమే ఎందుకు గుర్తుకు వచ్చారని ఆయన ప్రశ్నించారు. మా ఓట్లతో గెలిచి మమ్ములను, మాకు రావాల్సిన విదేశీ విద్య, జెరూసలేం యాత్ర, సబ్సిడీ బ్యాంకు లోన్లు, చర్చి నిర్మాణాలకు నిధులు ఇలా అనేక పథకాలను రద్దు చేసిన నువ్వు, మా సమస్యలను పరిష్కారం చేయని నువ్వు, రాష్ట్రంలో అధికారంలో ఉండడాని ఏమాత్రం అర్హత లేదని ఆయన విమర్శించారు. తెలుగుదేశం పార్టీ,తెలుగుదేశం ప్రభుత్వం అధికారం ఉన్నప్పుడు మాత్రమే నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గతంలో క్రిస్టియన్ సమస్యలను, పాస్టర్ల సమస్యలను పరిష్కారం చేసి, న్యాయం చేసి కావలసినటువంటి సహాయ సహకారాలు అందించి,ఈ సమాజంలో ఉన్నతమైనటువంటి స్థానంలో నిలబెట్టిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని ఆయన అన్నారు. అందుకోసమే తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో సెమీ క్రిస్మస్ వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని,దీన్ని జయప్రదం చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న క్రిస్టియన్ సోదరులందరూ కూడా పెద్ద ఎత్తున పాల్గొని, జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు. రాబోయే కాలంలో క్రిస్టియన్ సోదరులందరూ కూడా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలి, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యేవరకు పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని, మనల్ని మోసం చేసి,మనల్ని సమాజంలో గుర్తింపు లేకుండా చేసిన ఈ జగన్మోహన్ రెడ్డికి,కచ్చితంగా బుద్ధి చెప్పాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్స్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబు రాజ్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సొంగ సంజయ్ వర్మ, సీనియర్ నాయకురాలు బోదాల నంద కుమారి, క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షులు దువ్వారి భాస్కర్, ముప్వా విజయ, సునీత, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శాంతి, సంతోషాలకు చిహ్నమే క్రిస్మస్

### వాకర్స్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్

**గన్నవరం, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ :** శాంతి, సంతోషాలకు చిహ్నమే క్రిస్మస్ అని ఫాస్టర్లు రమేష్, జయకుమార్ అన్నారు. గన్నవరం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. క్రిస్మస్ ను ప్రపంచ వ్యాప్తంగా ఎంతో పవిత్రంగా భావిస్తారని అన్నారు. సెమీ క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న వాకర్స్ సభ్యులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిర్ పోర్ట్ మాజీ డైరెక్టర్ ముక్కామల సుబ్బారావు, వాకర్స్ ఇంటర్నేషనల్ సభ్యులు కే ఎన్ బాబురావు, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మదుపల్లి బాలకృష్ణమూర్తి, కార్యదర్శి వీసం ప్రసాదరావు, ట్రాక్ ఇంఛార్జ్ షేక్ అహ్మద్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ వీ వీ కృష్ణ మోహన్, సిహెచ్ శ్రీనివాసరావు, బిఎస్ఎన్ఎల్ ఏఈ బాబురావు, డాక్టర్ విజయకుమార్, పాలిటెక్నిక్ అధ్యాపకులు ఎలీషా, సభ్యులు పి.పెద్దబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## చీకటి జీవోను రద్దు చేయాలని న్యాయవాదుల నిరసన




**నందిగామ, డిసెంబర్ 20, మేజర్ న్యూస్:**న్యాయవాదులు సంఘం ఆధ్వర్యంలో చీకటి జీవోను రద్దు చేయాలని ల్యాండ్ యాక్ట్ జీవో నెంబర్ 27 వ్యతిరేకంగా బుధవారం న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బండి మల్లికార్జున రావు మాట్లాడుతూ ఈ జీవో వల్ల ప్రజలకు అసౌకర్యం కలుగుతుందని ఈ చట్టం ఈ చట్టాన్ని ఉపసంహరించాలని దీనివలన ప్రజలు చాలా అసౌకర్యానికి గురవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం కార్యదర్శి పంది ప్రకాష్, ఉపాధ్యక్షులు బొబ్బిలిపాడు భాస్కర్, సీనియర్ కాట్ర సత్యనారాయణ, బందులపాడు రామకృష్ణ, యాదవ్,షేక్ దాదా హుస్సేన్, గుర్రాల వెంకటరత్నం, వేల్పులు స్వామి, విజయ్ సినిమా పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**చందర్లపాడు, డిసెంబర్ 20, మేజర్ న్యూస్:** మండలంలోని రామన్నపేట గ్రామంలో రూ.40 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు బుధవారం పూజా కార్యక్రమంలో నిర్వహించి, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పాలన అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల ఇళ్ల ముంగిటకే అందించేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామ వాలంటీర్, గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థలను రూపొందించాలని తెలిపారు. ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి గత చంద్రబాబు ప్రభుత్వం మోసం చేస్తే అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల వ్యవధిలోనే లక్షల సంఖ్యలో ఉద్యోగాలు కల్పించి ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని చెప్పారు. ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టే ఇచ్చిన హామీలను ప్రాధాన్యత క్రమంలో అమలు చేస్తున్నారని కొనియాడారు. 30 లక్షల మందికి పైగా లబ్దిదారులకు ఇళ్ల స్థలాలు అందించిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సువర్ణ అధ్యాయన్ని లిఖించారన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా దాదాపు 500 కు పైగా సేవలను అందించడం జరుగుతుందని, ముఖ్యంగా 72 గంటల్లో సమస్య పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధర్మారావు జన్మదిన వేడుకలు



తెనాలిరూరల్, మేజర్ న్యూస్: జాతి కోసం ఎన్నో త్యాగాలు చేసిన ధర్మారావు ఆనందకరమైన పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని సాహితి రత్న నూతక్కి పూర్ణప్రజ్ఞాచారి అన్నారు.రూరల్ మండలం కొలకలూరు బైబిల్ మిషన్ చర్చి ఆవరణలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు,సేవారత్న ఉన్నం ధర్మారావు మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా మంగళవారం సాయంత్రం జరిగాయి. ఏబిఎమ్ చర్చి పాస్టరమ్మ నన్నేపాగ వేదాంత ప్రియదర్శిని ప్రార్థనతో తొలుత అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా సాహితీ రత్న పూర్ణప్రజ్ఞాచారి మాట్లాడుతూ 30 ఏళ్ల ఉద్యమ జీవితంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని జాతి కోసం నిలబడ్డాడని ఆయన పోరాటాల ఫలితమే నాటి ప్రభుత్వం సేవారత్నగా గుర్తించిందని ఇలాంటి వ్యక్తుల సేవలను జాతి ఎప్పుడు గుర్తుంచుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ నూతక్కి ఆచారి,మాజీ మాదిగ విద్యార్థి సామాఖ్య జిల్లా అధ్యక్షులు కూచిపూడి మోహన్ మాదిగ,పంచాయతీ వార్డు మెంబర్ సౌపాటి కోటేశ్వరి,ఉన్నం సన్నీ,ఉన్నం ఉమ్మానుయేలు,ఉన్నం అక్కయ్య,పాస్టర్ గొరికపూడి వినోద్,ఉన్నం పూర్ణచంద్రరావు,గొరికపూడి అఖిల్, నిఖిల్ పాల్గొన్నారు.

## పారేపల్లి సహకారంతో నిత్యావసర సరుకులు అందచేత



మంగళగిరి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ సహకారంతో రేవేంద్రపాడు గ్రామంలోని మేడ రాధా కుటుంబానికి బుధవారం నిత్యావసర సరుకులు అందచేశారు. తల్లి కూతుళ్ళకి ప్రతినెల నిత్యావసర సరుకులు ఇస్తానన్న మాట ప్రకారం ఎప్పటిలాగే డిసెంబర్ నెల కూడా నిత్యావసర సరుకులు అందజేశారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ కాగితాల స్వాతి నియోజకవర్గ అధ్యక్షులు వుడతా శ్రీనివాసరావు జాయింట్ సెక్రటరీ తిరువీధుల కిరణ్ యువజన అధ్యక్షులు ఆలా శివాజీ పట్టణ అధ్యక్షులు మంద్రు సత్యనారాయణ గొడ్డెలగల జయలక్ష్మి నియోజకవర్గ అధ్యక్షురాలు మధు నాగ దుర్గ దానబోయిన సునీత గుంటూరు పట్టణ అధ్యక్షులు కొమ్మాకుల విజయ భాస్కర్ మధు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుద్దపల్లి నాగరాజు జన్మదిన వేడుకలు



తెనాలి,మేజర్ న్యూస్: కులాలకతీతంగా నాగరాజు చేసే సేవను ఎంతోమంది ఆదర్శంగా తీసుకోవాలని వైసీపీ సీనియర్ నాయకులు డాక్టర్ కత్తెర సురేష్ పేర్కొన్నారు. పట్టణంలోని చెంచుపేట ఎన్టీఆర్ కమ్యూనిటీ హాల్ వద్ద వైఎస్సార్సీపీ రాష్ట్ర దళిత నాయకులు,సేవారత్న సుద్దపల్లి నాగరాజు జన్మదిన వేడుకలు ఘనంగా మంగళవారం సాయంత్రం జరిగాయి.ఉమేష్ చంద్ర బొమ్మ దగ్గర నుంచి సభ వేదిక వరకు అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించా రు. అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి గజమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమాని వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు కత్తెర సురేష్,హార్వెస్ట్ ఇండియా అధినేత డాక్టర్ కత్తెర డేవిడ్ యస్వంత్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గౌరీ శంకర్,అత్తోట శరత్,అత్తోట చంటి,నలుకుర్తి రమేష్,న్యాయవాది రాజారామ్, మైలా బాను,అక్బర్,సాయి గోపి,రాయల్,కూచిపూడి మోహన్ మాదిగ,మాజీ ఎంపీటీసీ సభ్యులు పిడపర్తి కిరణ్ కుమార్,సుంకర బుజ్జి,మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు జ్యోతుల బాబీ,తేలప్రోలు సర్పంచ్ బాషా,కాకి దేవసహాయం తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# తొమ్మిదో రోజుకు చేరిన అంగన్వాడి కార్యకర్తల నిరవధిక సమ్మె

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల తాసిల్దార్ కార్యాలయం ఎదుట తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు చేస్తున్న నిరవధిక సమ్మె బుధవారం నాడు తొమ్మిదో రోజుకు చేరింది .అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు చేస్తున్న సమ్మెకు మద్దతుగా సిఐటియు ఉపాధ్యక్షులు జెట్టి బాలరాజు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు మోకాళ్లపై నిలబడి తమ నిరసన తెలియజేశారు .అనంతరం గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయం నుంచి కాలినడకన బయలుదేరి స్టేట్ బ్యాంక్ వరకు. నడిచారు. రోడ్డు ప్రక్కనే ఉన్న దుకాణాలు వద్దకు బస్సుల్లో ఉన్న ప్రయాణికుల వద్దకు వెళ్లి భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిశీలించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో తెలంగాణ రాష్ట్రం కంటే వెయ్యి రూపాయల అదనంగా ఇస్తామని వాగ్దానం చేశారని, నేడు పెరుగుతున్న ధరలు ఎక్కువగా ఉండటంతో అందజేసే జీతం సరిపోద న్నారు,, నేడు పెరుగుతున్న ధరల రీత్యా,న్యాయంగా దక్కాల్సిన వేతనాన్ని పెంచడం న్యాయమైనదేనని అన్నారు .అంగన్వాడీల పట్ల ప్రభుత్వం కక్షపూరితమైన చర్యలు చేపడుతుందన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం . ఆలోచించి తగిన న్యాయం జరిగే విధంగా వేతనాన్ని పెంచి సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ నియోజకవర్గ నాయకులు యార్లగడ్డ శివయ్య, అంగన్వాడి కార్యకర్తలు జయ ,సుజాత, సరస్వతి, నాగమణి, అంజన, వెంకటేశ్వరమ్మ, సరోజినీ ,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.




# సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు కల్పించాలి : చాంద్ బాష

గుంటూరు మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, గుంటూరు గవర్నమెంట్ జనరల్‌హాస్పిటల్‌లో సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ ని బుధవారం కలిశారు. ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగుల పెండింగ్ లో ఉన్న మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులు చెల్లించాలని కోరారు. ఉద్యోగులకు ప్రత్యేక ఈహెచ్ ఎస్ వార్డు కేటాయించాలని, సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలలో ప్రాధాన్యత కల్పించాలని హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ ను. కోరారు. పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొని వెళ్ళారు. సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ వెంటనే స్పందించి ఉద్యోగులకు సంబంధించిన మెడికల్ రీయింబర్స్మెంట్ కోసం ప్రత్యేక డ్రైవ్ ద్వారా అన్ని క్లైమ్ లు పూర్తిగా క్లియర్ చేస్తున్నామని, ఉద్యోగులకు నాట్కో సెంటర్లో పది గదులు రిజిస్టర్ చేసి ఉంచామని చెప్పారు., సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలలో ప్రాధాన్యత పూర్తి స్థాయిలో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. దీనిపై ఉద్యోగ సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు., ఈ సందర్భంగా ఉద్యోగ సంఘ నేతలు సూపరింటెం డెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా, జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి, నగరశాఖ అధ్యక్షులు వై నాగేశ్వరరావు, నగర శాఖ సంయుక్త కార్యదర్శులు నాగభూషణం, కనకారావు, మహిళా విభాగం అధ్యక్షురాలు యల్.పద్మావతి, లలిత కుమారి, అనిత, నర్సింగ్ సంఘం నాయకులు హేమలత, షబానా సుల్తానా, ఓపియస్ సాధన సమితి కోఆర్డినేటర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు



# జిల్లా పరిషత్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లా ప్రజా పరిషత్, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్, ఆర్ డబ్ల్యు ఎస్ ఆధ్వర్యంలో 16 వ గ్రాండ్ క్రిస్టమస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి కత్తెర హెనీ క్రిస్టిన కల్వరి లవ్ ఆఫ్ జీసస్ మినిస్ట్రీస్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ రెవ. డా. జోయ్.పి .మధు మరియు రెవ. డా. జెస్సీ వీణ సందేశం అందించారు. అనంతరం చైర్ పర్సన్ క్రిస్టినా కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ క్రైస్తవం అనేది 'మతం' కాదు, 'జీవన విధానం' అని. ఏ వ్యక్తి అయితే అవధులు లేని ప్రేమని చూపిస్తూ ప్రతీకా రం, ఈర్ష్య, అసూయ, ద్వేషం లాంటివి మరచి పోతాడో అతడే నిజమైన క్రైస్తవుడు. మనలోని ఆత్మీయ తృష్ణ చల్లారేంత వరకూ, క్రీస్తు మన హృదయంలో జన్మించేంత వరకూ మనం ఆయన కోసం ఎదురు చూడాలి. ఎప్పుడైతే ఆయన మన హృదయాల్లో జన్మించడం వలన నిజమైన శాంతి నెలకొంటుందో, అప్పుడు మనకిక వేరే సాక్ష్యాలు అవసరం లేదు. అది మన జీవితాల ద్వారా ప్రతిబింబిస్తుంది. కేవలం వ్యక్తిగతంగానే కాకుండా సామాజికంగా కూడా ఈ మార్పు కనపడుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఈ జి. బ్రహ్మయ్య, ఆర్డబ్ల్యూఎస్. ఎస్ ఈ ఆర్. సురేష్షెవ. న్యూటన్ నేమలికంటి. జిల్లా ప్రజా పరిషత్, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ , ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సమరశీల ఉద్యమాల రథసారథి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి(ఇప్టా)

మంగళగిరి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో జాతీయ స్థాయి పాదయాత్రలు గుంటూరు నుంచి బయలుదేరి మంగళవారం రాత్రి మంగళగిరి కి చేరుకుంది. రెండవ రోజైనా బుధవారం ప్రజానాట్యమండలి పాదయాత్రలు మంగళగిరి పాత బస్టాండ్ సెంటర్లో భవన నిర్మాణ కార్మికులతో కలసి ప్రజా గేయాలు ఆలపించారు. భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. అనంతరం మంగళగిరి గౌతమ బుద్ధ రోడ్డు మీదగా ద్వారకా నగర్ ఎస్ ఎల్ ఎన్ చైతన్య స్కూల్లో విద్యార్థులతో మాట్లాడి ప్రజా గేయాలను ఆలపించి విద్యార్థులను చైతన్యనిప చేశారు. ఎస్ ఎల్ ఎన్ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ అండ్ కస్పాండెంట్ బాలకృష్ణ మాస్టార్ స్టూడెంట్ తో ఒక ఫ్రెండ్ లాగా ఉంటున్నారని మీరు కూడా ఎంతో మర్యాదగా నడుచుకొని, పెద్దవారిపట్ల గౌరవంగా ఉండి విద్యా బుద్ధులు నేర్చుకొని ఉన్నత శిఖరాలలో ఉండాలని, మంచి ఉద్యోగాలు సంపాదించాలని ప్రజానాట్య మండలి వారు విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. అనంతరం అంబేద్కర్ బొమ్మ వద్ద అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలియజేసి.ఆంధ్ర ప్రదేశ్ ప్రజా నాట్యమండలి (ఇప్టా) జాతీయ కార్యదర్శి గని, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చంద్ర నాయక్ పెంచలయ్య, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్యలు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు నేను అధికారంలోకి వస్తే అంగన్వాడీలు సమస్యలు పరిష్కరిస్తానని చెప్పి నమ్మి ఓట్లు వేయించుకొని తీరా అధికారం వచ్చిన తర్వాత అంగన్వాడీలను పట్టించుకోకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. డిమాండ్ల సాధన కోసం వారు చేస్తున్న సమ్మెకు పూర్తిస్థాయిలో ఆంధ్ర ప్రదేశ్ ప్రజానాట్యమండలి మద్దతు తెలియజేస్తుం దని అన్నారు. అంబేద్కర్ బొమ్మ వద్ద నుండి పాదయాత్ర డాన్ బాస్కో స్కూల్ డోలస్ నగర్ మీదగా తాడేపల్లి విజయ వాడ బ్యారేజ్ మీదగా భవానిపురం చేరుకొని సాయంత్రం ఐదు గంటలకు భవా నిపురం శివాలయం సెంటర్లో ఆట - పాట- మాటతో ముగుస్తుంది. ఆంధ్ర ప్రదేశ్ ప్రజానాట్యమండలి కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్ రామకృష్ణ కోశాధికారి ఆర్ పిచ్చయ్య రాష్ట్ర ఆఫీసు బేరర్స్ ఎస్కే నజీర్, ఎ శివయ్య, మహంత లక్ష్మణరావు ఆరేటి రామారావు సీతారాం ప్రసాద్ పోతురాజు నాగేశ్వరరావు డప్పు సూరి నాగభూ షణం అనంతలక్ష్మి స్వర్ణ సులోచన, సిపిఐ నాయ కులు జాలాది జాన్ బాబు, అన్నవరపు ప్రభాకర్, హనుమయ్య, గండికోట దుర్గారావు, తుడుమెళ్ళ వెంకటయ్య, డాంగే, మునగాల రామారావు, ఉయ్యాల సత్యనారాయణ గోహర్ జానీ, ఎస్ ఎల్ ఎం చైతన్య స్కూల్ విద్యార్థులు తదితరులు ఉన్నారు.



# ఓటరు క్లైములు తక్షణమే పరిష్కారం..జిల్లా కలెక్టర్ ఆదేశం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జిల్లాలో స్పెషల్ సమ్మరి రివిజన్ 2024 క్లైయిమ్స్ పరిష్కారంపై బుధవారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో ఎస్ఎస్ఆర్ 2024 జిల్లా రోల్ అబ్జర్వర్ మరియు ఏపి పోల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబరు సెక్రటరీ బి శ్రీధర్, జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనరు కీర్తీ చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖరరావు తో కలసి ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రోల్ అబ్జర్వర్ బి శ్రీధర్ జిల్లాలో ఎస్ఎస్ఆర్ 2024 క్లైయిమ్ ల పరిష్కారానికి సంబంధించి రికార్డులు, రిజిష్టర్లను పరిశీలించారు. అనంతరం క్లైయిమ్స్ సూపర్ చెక్ లో భాగంగా ఎస్ఎస్ఆర్ 2024 జిల్లా రోల్ అబ్జర్వర్ బి శ్రీధర్ గుంటూరు పశ్చిమ, తూర్పు, మంగళగిరి నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయిలో పోలింగ్ బూత్ ల వద్ద ఓటరు క్లైయిమ్ లను పరిశీలించారు. గుంటూరు పశ్చిమ నియోజ కవర్గంలోని టీజేపీఎస్ కళాశాలలోని 49, 50, 55, 56, 57, 58 గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పాత బస్టాండ్ వద్ద ఉన్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలోని 122, 123, 124, 130, 131, 132, 133, 134, 137 మంగళగిరి నియోజకవ ర్గంలో మంగళగిరి కొప్పురావు కాలనీ మున్సిపల్ ప్రైమరీ పాఠశాలలో 171,172,173 పోలింగ్ బూత్ లలో జిల్లా రోల్ అబ్జర్వర్ బి శ్రీధర్ బూత్ లెవల్ అధికారులు వద్ద ఓటర్ల జాబితా వివరాలు, క్లైయిమ్ లను పరిశీలించారు. బీఎల్వో ల రిజిష్టర్లు, ఫారం 6, 7, 8 తదితర క్లైయిమ్ ల పరిష్కరించిన విధానం, దానికి సంబంధించిన సమర్పించిన ధృవ పత్రాలు, నివేదికలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఆర్ 2024 జిల్లా రోల్ అబ్జర్వర్ మరియు ఏపి పోల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబరు సెక్రటరీ బి శ్రీధర్ మాట్లాడుతూ నూతనంగా యువత ఓటు కోసం అందించిన దరఖాస్తులకు విద్యావంతులైన వారి నుంచి ఆధార్ కార్డుతో పాటు, స్టడీ సర్టిఫికేట్లు ధృవ పత్రాలుగా బీఎల్వోలు తీసుకోవాలన్నారు. నూతనంగా ఓటు కోసం 20 సంవత్సరాల వయస్సు వారు దరఖాస్తులు అందించితే వారు ఇప్పటి వరకు ఓటరుగా నమోదు కాకపోవటానికి గల కారణా లను పూర్తిగా తెలుసుకొని క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించాలన్నారు. ఓట్లు తొలగింపుల కోసం అందిన దరఖాస్తులు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రకారమే పరిష్కరించాలన్నారు. పోలింగ్ బూత్ పరిధిలో 4శాతం కు మించి ఓటరు చేరికలు ఉన్న, రెండు శాతానికి మించి ఓట్లు తొలగింపు ఉన్న ఈఆర్వోలు, ఏఈఆర్వోలు సంబం ధిత పోలింగ్ బూత్‌లోని దరఖాస్తులను క్షేత్రస్థా యిలో తప్పకుండా పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీకు మారి, రవీందరరావు, గుంటూరు రెవెన్యూ డివిజ న్ అధికారి శ్రీధర్, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ లక్ష్మీ శివజ్యోతి, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, సిటిప్లానర్ ప్రదీప్, ఎంటీఎంసీ అదనపు కమిషనర్ హేమమాలిని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ నారాయణ, తహశీల్దార్లు సాంబశివరావు, నగేష్, ఫణీంద్రబాబు, రాం ప్రసాదు, కలెక్టరేట్ కో ఆర్డినేషన్ సెల్ సూపరింటెండెంట్ శిరీషా, డిప్యూటీ తహశీల్దారు ఫణి కుమార్, బీఎల్వోలు పాల్గొన్నారు.

# పేదలకు ప్రభుత్వం వెంటనే ఇళ్ల పట్టాలు ఇవ్వాలి : సిపిఎం



మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరి నియోజక వర్గంలో ఎన్నో సంవత్సరాలుగా వివిధ రకాల భూములు ఇల్లు వేసుకొని నివాసం ఉంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. మంగళగిరి నియోజకవ ర్గంలో ఇళ్ల పట్టాలు, ఇళ్ల స్థలాల సమస్యల పరిష్కా రానికై సిపిఎం ఆధ్వర్యంలో మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ మంగళగిరి కార్పొరేషన్ కార్యా లయం వద్ద బుధవారం ధర్నా కార్యక్రమం జరి గింది. ఈ కార్యక్రమానికి సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగయ్య అధ్యక్ష త వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పేదలు ఎదు ర్కొంటున్న సమస్యలను అధికారి యంత్రాంగం, అధికార పార్టీలు పట్టించుకోవడం లేదని విమర్శిం చారు. 30 వేల మంది ఇల్లు వేసుకుని నివాసం ఉంటున్నారని, వారిలో పదివేల మందికి ఇవ్వడం జరిగిందని అన్నారు. మరో 20 వేల మంది ఇళ్ల పట్టాల కోసం ఎదురుచూ స్తున్నారని అన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా నిరుపేద పేదలు ఇల్లు చేసుకున్నారని అన్నారు. అభ్యంతరం లేని స్థలాల్లో కూడా పట్టాలి ఇవ్వడం లేదని విమర్శిం చారు. తొలగించిన ఇళ్ల స్థానంలో ప్రత్యామ్నాయ ఇళ్ల స్థలాలు ఇవ్వడం లేదని విమర్శించారు. నియోజకవర్గం ప్రస్తుతం ప్రజా ప్రతినిధి లేని నియోజకవర్గం గా ఉందని అన్నారు. రాజధానికి ఇచ్చిన భూముల్లో డొంక పోరంబోకు భూములు, చెరువు భూములు ఉన్నప్పటికీ వాటిని తీసుకోవడం జరిగింది అన్నారు. పేదలు నివాసం ఉంటున్న ప్రాంతాల్లో పట్టాలు ఇవ్వడానికి మాత్రం ప్రభుత్వా నికి పట్టడం లేదని విమర్శించారు. తాడేపల్లి పట్టణంలోని సుందరి నగర్, కృష్ణ నగర్, రామయ్య కాలనీ, పుష్కరాల సందర్భంగా రోడ్డు మార్గంలో ఉన్నవారిని తొలగించారు వీరికి ప్రత్యామ్నాయమై స్థలా లు చూపలేదని విమర్శించారు. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమస్యను కూడా వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దళితులకు స్మశాన స్థలాలు లేక ఇబ్బందులు పదు తున్నారని వారికి వెంటనే స్మశాన స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలాన్ని ప్రజలవే అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం సూర్యారావు, ఎం రవి సిపిఎం సీనియర్ నాయకులు జె వి రాఘవులు, ఈమని అప్పారావు, డి వెంకట్ రెడ్డి. సిపిఎం నాయకురాలు డి శ్రీనివాస్ కుమారి, సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వై కమలాకర్, సీనియర్ నాయకులు పి బాలకృష్ణ, పట్టణ కమిటీ సభ్యులు జె శివ భవనారాయణ, టి శ్రీరాములు, ఎం బాలాజీ, తదితరులు పాల్గొ న్నారు. కమిషనర్ కు వినతిపత్రం అందజేత మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ వి నిర్మల కుమార్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మలా కుమార్ మాట్లాడుతూ రెవెన్యూ సంబంధించిన ఇళ్ల స్థలాల సమస్యను మండల తాసిల్దారులకు, జిల్లా కలెక్టర్కు తెలియజేస్తానని తెలిపారు. ఆమెరకు సమస్య పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా కార్పొరేషన్ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థను కూడా మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటా మని హామీని ఇచ్చారు. హామీ అనంతరం ధర్నా కార్యక్రమాన్ని విరమించారు.

# జర్నలిస్టులందరూ స్పందించాలి




గుంటూరు, మేజర్ న్యూస్ : నయా పైసా ఆర్థిక ప్రయోజనం ఆశించకుండా దశాబ్దాల తరబడి పనిచేస్తున్న జర్నలిస్టుల అందరికీ ఓ ఇల్లు లభించే అవకాశం వచ్చిందని జర్నలిస్టు యూనియన్ నాయకుడు నిమ్మరాజు చలపతిరావు అన్నారు. ఇక గతంలో ఆంధ్రప్రభ ఆంధ్ర పత్రిక ఆంధ్రజ్యోతి, ఉదయం ఇలా ఎన్నో దినపత్రికలో సాంకేతిక కారణాలతో తాత్కాలికంగా మూతబడిన ఆయా పత్రికల్లో పని చేస్తూ జర్నలిస్టులకు ఏపీయూడబ్ల్యూజే కొండంత అండగా నిలబడింది. ఈ విషయంలో లోతుగా వెళ్లాల్సిన అవసరం పడింది. ఇక యూనియన్ విషయానికి వస్తే ఉమ్మడి రాష్ట్రంలో విశాలాంధ్ర ఆంధ్రభూమి, ఆంధ్రప్రభ, విశాలాంధ్ర జర్నలిస్టులు క్రియాశీలక పాత్ర వహించారు. అత్యధిక జిల్లాలలో నాయకత్వం వహించిన విషయాన్ని ఎవరైనా కాదనలేని సత్యం. ఈ విషయంలో శ్రీనివాస్ రెడ్డి దేవులపల్లి అమర్, అమర్నాథ్ నిమ్మరాజుల చలపతిరావు ల పాత్ర అనిర్వచనం. జిల్లా స్థాయి నుంచి నరేందర్ రెడ్డి ప్రత్యక్షంగా ఆర్ వి రామారావు తదితరులు ఎందరో ఉన్నారు. ప్రస్తుత తరుణంలో ఆంధ్ర భూమిలో దశాబ్దాల తరబడి పని చేస్తూ వచ్చిన జర్నలిస్టులందరికీ చేయూతనివ్వండి.

# న్యూ గుంటూరు రైల్వే స్టేషన్ అభివృద్ధి కమిటీ సభ్యురాలిగా కత్తి మేరీ సరోజినీ నియామకం



గుంటూరు సిటీ మేజర్ న్యూస్ : న్యూ గుంటూరు రైల్వే స్టేషన్ అభివృద్ధి కమిటీ సభ్యురాలుగా మమ్మల్ని తీసుకున్నందుకు జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్ గారి కి ధన్యవాదములు తెలుపుతూ నాకు ఇచ్చిన ఈ బాధ్యతకు అనుగుణంగా పనిచే స్తానని అలాగే ప్రయా ణికుల కష్టాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించడానికి నా వంతు కృషి చేస్తానని అలాగే రైల్వే స్టేషన్ అభివృద్ధిలో కూడా నాతోపాటు అందరిని కూడా భాగస్వాములు చేస్తూ అధికారులతోటి సమన్వయ పరుచుకుంటూ రైల్వే స్టేషన్ అభివృద్ధికి తెలుపుకుంటున్నాను.

# బిక్షాటన చేయడం ద్వారా అంగన్వాడిలు



పొన్నూరు మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అంగన్వాడీ నిర్వహిక సమ్మెలో భాగంగా తొమ్మిదవ రోజు జరిగిన సమ్మె భిక్షాటన చేయడం ద్వారా నిరసననుతెలిపారు .కార్యక్రమంలో భాగంగా సిఐటియు యూనియన్ నాయకులు నిమ్మకూరు రమేష్ బాబు మాట్లాడుతూ అంగన్వాడీలు బిక్షాటన చేసి మన గౌరవనీయులైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తమ న్యాయబద్ధమైన డిమాండ్లను తక్షణమే పరిశీలించాలని కోరారు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి తాను అధికారంలోకి వస్తే తెలంగాణ కంటే అదనంగా వెయ్యి రూపాయలు ఇస్తానని వాగ్దానం చేశాడన్నారు. ఆనాడు ఇచ్చిన మాటని నిలుపుకోమని సిఐటియు యూనియన్ ద్వారా అడుగుతున్నా మన్నారు .అంగన్వాడీ డిమాండ్లు అమలు చేయకపోతే రాబోయే రోజుల్లో జగన్మోహన్ రెడ్డి మూల్యం చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. జగన్ మోహన్ రెడ్డి తన మొండి వైఖరిని మార్చుకోవాలని తక్షణమే సిఐటియు యూనియన్ నాయకుల్ని చర్చలకు పిలిచి సమస్యనుపరిష్కరించవలసిందిగా సిఐటియు అంగన్వాడి యూనియన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సుకన్య ,పద్మజా ,శిరీష తదితరులు పాల్గొన్నారు.

# కిరణ్ కుమార్ గెలుపు ఖాయం



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: వచ్చే ఎన్నికల్లో పత్తిపాడు నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేయుచున్న బలసాని కిరణ్ కుమార్ గెలుపు ఖాయమని జి డి సి సి బ్యాంక్ చైర్మన్ సీతారామాంజనేయులు (లాలుపురం రాము), ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ లు అభిప్రాయం వ్యక్తం చేశారు. నగర శివారు మిర్చియార్డ్ సమీపంలోని ఒక హోటల్లో బుధవారం వై ఎస్ ఆర్ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ సమీక్ష సమావేశం జరిగింది. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీటీడీ సలహా మండలి సభ్యులు తాడిశెట్టి మురళీమోహన్, రూరల్ మండలం జడ్పీటిసి తుమ్మల సుబ్బారావు, మిర్చి యార్డ్ డైరెక్టర్ ఇంద్ర, వైసిపి నాయకులు ఆళ్ల రవి దేవరాజు, గుంటూరు- 1 డివిజన్ ఇంచార్జ్ ఏటుకూరు విజయసారథి, నూనె ఉమామహేశ్వర్ రెడ్డి, ఇంటూరి అంజిరెడ్డి, వంగా నవీన్ రెడ్డి, మెట్టు వెంకటప్పారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన విద్యుత్ పొదుపు వారోత్సవాలు



తెనాలి,మేజర్ న్యూస్: విద్యుత్ వినియోగం ఊహించని విధంగా పెరుగుతోందని వినియోగం తగ్గించి పొదుపుగా వాడుకుంటేగాని ఆర్థికంగా నిలబడకలుగుతామని లేకపోతే ఇంటి అద్దెకన్నా కరెంటు బిల్లు ఎక్కువౌతుందని తెనాలి ఎలక్ట్రికల్ ఎక్జుక్యూటివ్ ఇంజనీర్ వి.వి చిరంజీవి అన్నారు. బుధ వారం విద్యూత్ వారోత్సవాల ముగింపు సందర్భంగా ప్రస్తుతం టీవీలు, ఏసీలు, కూలర్లు,వాషింగ్ మిషన్లవినియోగం బాగా పెరిగిపోయిందని దీంతో విద్యుత్ వినియోగం కూడా భారీగా పెరుగుతోందన్నారు.కొంతమంది విద్యుత్‌ను ఇష్టానుసారంగా వినియోగిస్తున్నారని ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు లైట్లు,ఫ్యాన్లు ఆపకుండా వెళ్తారని వ్యవసాయంలో కూడా స్టార్టర్లు పెట్టి విద్యుత్‌ను దుబారా చేస్తే భావితరాలకు విద్యుత్ కొరవడే ప్రమాదంతో పాటు బిల్లు పెరుగుతుందని,ఈ నేపథ్యంలో విద్యుత్‌శాఖ విద్యుత్ పొదుపు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను,విద్యుత్ అధికంగా వినియోగించడం వల్ల కలిగే అనర్థాలను తెలియజేసేందుకు ఈనెల14వతేదీ నుంచి 20 వతేదీ వరకు వివిధ రుపాల్లో విద్యుత్ పొదుపు వారోత్సవాలను నిర్వహించామన్నారు.

## రాష్ట్ర రాజకీయాల్లో జనసేన ప్రస్థానం చారిత్రాత్మకం



గుంటూరు, మేజర్ న్యూస్: ఉన్నతమైన ఆశయాలు, పవన్ కల్యాణ్ భావజాలమే పునాదిగా జనసేన పార్టీ ఆవిర్భవించిందని, రాష్ట్ర రాజకీయాల్లోనే జనసేన ప్రస్థానం చారిత్రాత్మకమైనదని జనసేన పార్టీ జిల్లా, నగర అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, నేరేళ్ళ సురేష్ అన్నారు. జనసేన పార్టీ 40 వ డివిజన్ అధ్యక్షుడు విన్నకోట మల్లికార్జునరావు ఆధ్వర్యంలో పెదపలకలూరులో జరిగిన జనసేన పార్టీ బలోపేత సభకు వారు ముఖ్యఅతిథులుగా పాలోన్నారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున తటస్థులు, వైసీపీకి చెందిన వారు పార్టీలో చేరారు. రాష్ట్ర కార్యదర్శి నాయబ్ కమల్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలను, దళితులను జగన్ నమ్మించి వంచించారని ధ్వజమెత్తారు. వైసీపీ దాష్టీకాల నుంచి రాష్ట్రాన్ని కాపాడే శక్తి ఒక్క జనసేనకే ఉందన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధులు రాయపాటి అరుణ, కన్నా రజనీలు మాట్లాడుతూ పవన్ కల్యాణ్ నాయకత్వం రాష్ట్రానికి చారిత్రక అవసరమన్నారు. ప్రజాసమస్యలపై జనసైనికులు, వీరమహిళలు చేస్తున్న నిరంతర పోరాటమే జనసేన పార్టీకి బలమన్నారు. పత్తిపాడు నియోజకవర్గ సమన్వయ కర్త కొర్రపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ పత్తిపాడు గడ్డ జనసేన అడ్డ అన్నారు. జనసైనికులు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమవాలన్నారు. తొలుత గుజ్జనగుండ్ల సెంటర్ నుంచి బాణాసంచా కాలుస్తూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీలో చేరిన వారితో పార్టీకి నిబద్ధతతో పనిచేస్తామని, పార్టీ అధినేత నిర్ణయాలను తూచా తప్పకుండా పాటిస్తామని, రానున్న ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని గాదె వెంకటేశ్వరరావు, నేరేళ్ళ సురేష్ లు ప్రమాణం చేపించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయ్ శేఖర్, రత్తయ్య, ప్రసాద్, ఆళ్ళ హరి, చింతా రాజు, సోమి ఉదయ్, యడ్ల నాగమల్లేశ్వరరావు, సూరిశెట్టి ఉదయ్, సుంకే శ్రీను, పులిగడ్డ గోపి, సునీల్, అడపాల శివ నాగేశ్వరరావు, బొమ్మిశెట్టి వెంకటేశ్వరరావు, పసుపులేటి రమేష్ యాదవ్ కరణం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆటల పోటీల ప్రాంతాలు ఎంపిక

గుంటూరు, మేజర్ న్యూస్ : ఈ నెల 26 వ తేది నుండి జిల్లాలో జరుగనున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక నల్లపాడు లోని లయోలా పబ్లిక్ స్కూల్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఏటుకూరు లోని సత్యసాయి స్కూళ్ళలోని గ్రౌండ్లలో ఆటల పోటీల నిర్వహణకు చేపట్టిన పనులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి , సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి, నగరపాలక సంస్థ కమీషనర్ కీర్తి చేకూరి తో కలసి బుధవారం సాయంత్రం పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మేరకు క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో క్రీడలకు అవసరమైన ఆట స్థలాలతో పాటు మౌలిక వసతులు కూడా చక్కగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ ఆట స్థలాల పరిశీలన కార్యక్రమంలో ఆర్డీఓ పి.శ్రీఖర్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి వెంకటేశ్వర్లు, నగరపాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ వెంకట కృష్ణయ్య, తహశీల్దార్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీతో టీఎస్ఎస్‌సీ అవగాహన ఒప్పందం




చేబ్రోలు, మేజర్ న్యూస్ : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీతో న్యూఢిల్లీలోని టీఎస్ఎస్‌సీ (టెలికాం సెక్టార్ స్కిల్ కౌన్సిల్) అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని బుధవారం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టెలికాం సెక్టార్ స్కిల్ కౌన్సిల్ సీఈవో అరవింద్ బాలితో వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. యూని వర్సిటీలోని ఆఫీస్ ఆఫ్ డీన్ ప్రమోషన్స్ కొలాబరేషన్స్ అండ్ ఫ్యాకల్టీ అఫైర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అవగాహన ఒప్పందం అనంతరం వివిధ విభాగాల డీన్లు, అధిపతులతో టీఎస్ఎస్‌సీ సీఈవో అరవింద్ బాలి ఇంటరాక్టివ్ సెషన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు భారతదేశం స్కిల్ క్యాపిటల్‌గా ఏర్పాటు కాబోతుందన్నారు. దేశం లోని యువతకు స్కిల్‌ను డెవలప్ చేసి టెలికాం సెక్టార్‌లో ఉపాధి చూపించడమే మా లక్ష్యమని పేర్కొన్నారు. అంతేకాకుండా ఇండస్ట్రీ 4.0, వెబ్ 3.0, 5జీ నెట్‌వర్క్, ఐవోటీ, డ్రోన్స్, ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ వంటి కొత్త టెక్నాలజీల్లో యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించి డిజిటల్ ఇండియాగా మార్చబోతున్నామన్నారు. టెలికాం రంగం, డిజిటల్ టెక్నాలజీలో ప్రత్యేక శిక్షణ ద్వారా పరిశ్రమలకు అవసరమైన టెక్నాలజీలను విద్యార్థులకు అందించడం ద్వారా ఇండస్ట్రీ డిమాండ్‌ను తగ్గించవచ్చునన్నారు. నైపుణ్యాభివృద్ధితోనే జీవితంలో మంచి ఉపాధిని, ఉన్నత స్థానాలను పొందగలరన్నారు. కార్యక్రమంలో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, వర్సిటీలోని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## లాలాపేట డ్రగ్స్ కేసులో విచారణ ముమ్మరం

**- విఆర్ కు ఎస్ఐ, కానిస్టేబుల్**

**- సిఐ పాత్రపై విచారణ**




గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు లాలాపేట స్టేషన్ పరిధిలో డ్రగ్స్ కేసు వ్యవహారం అధికారుల మెడకు చుట్టుకుంటుంది. మొదట గోప్యంగా ఉన్న ఈ వ్యవహారం బయటకు పొక్కింది. ఇటీవల లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఇద్దరు యువకులను సెబ్ పోలీసులు పట్టుకోవడానికి ప్రయత్నించారు. ఆ సమయంలో లోకేష్ అనే యువకుడు దొరికాడు. గోపి అనే యువకుడు పరారైనాడు. అనంతరం అతన్ని విచారణ కోసం లాలాపేట పోలీసులకు అప్పగించారు. సంఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు గోప్యంగా విచారణ చేపట్టారు. సెల్ ఫోన్ కాల్ డేటా ఆధారంగా కొందరు యువకులను స్టేషన్ కి పిలిపించి నట్లు తెలిసింది. విచారణలో భాగంగా కొందరి వద్ద నుంచి పెద్ద మొత్తం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వినిపించాయి. కేసులో వ్యక్తులు పదేపదే చిక్కుతున్న పోలీసులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నట్లు తెలిసింది. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో విచారణ చేపట్టారు. విచారణలో ఎస్సై అమర్ వర్ధన్, కానిస్టేబుల్ రమేష్ లు ఉదాసీనంగా వ్యవహరించినట్లు అధికారులు గుర్తించారు. ఇరువురిని విఆర్ కు పంపుతూ ఉత్తర్వులు జారీ చేశారు. కేసును రేంజ్ ఐజి పాలరాజు, జిల్లా ఎస్పీ ఆరిఫ్ ఆఫీజ్ లు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. కేసులో సీఐ పాత్రపై కూడా లోతుగా దర్యాప్తుకు ఆదేశించినట్లు తెలిసింది. ప్రజా ప్రతినిధి కుమారుడు పై ఆరోపణలు లాలాపేట డ్రగ్స్ కేసులో నెల్లూరు జిల్లా అధికార పార్టీ కుమారుడు ఉన్నట్లు తెలిసింది. కుమారుడు ఫోన్ కాల్ లిస్టులో అధిక మందికి కాల్ చేసినట్లు వివరాలు ఉన్నాయని పోలీసులు గుర్తించారు. అతన్ని స్టేషన్కు పిలిపించి రాజకీయ ఒత్తిడి రావడంతో వెంటనే పంపించినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. గతంలో నల్లపాడు స్టేషన్‌లో కూడా వీరిపై డ్రగ్స్ కేసు ఉన్నట్లు సమాచారం. కొన్ని నెలల క్రితం బాపట్ల జిల్లా మార్టూరు సర్కిల్ పరిధిలో మత్తు పదార్థాలు దొరికాయి. అప్పుడు కూడా నెల్లూరు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధి కుమారుడు పాత్ర ఉన్నట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. ఆ సమయంలో కూడా అతని పేరు ఎఫ్ఐఆర్‌లో నమోదు కాకుండా ప్రజాప్రతినిధి ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం కేసుకు సంబంధించి లోకేష్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని నుంచి సుమారు రెండు లక్షల విలువైన మత్తు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసుకు సంబంధించి గోపి అనే వ్యక్తిని అరెస్ట్ చేయాల్సి ఉంది. ప్రస్తుతం అతని కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు లాలాపేట సీఐ శ్రీనివాసరావు తెలిపారు. గోపి సెల్ ఫోన్ స్విచాఫ్ లో ఉందని కాల్ డేటా ద్వారా పట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు వివరించారు. కేసుకు సంబంధించి తాను ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని, నిష్పక్షపాతంగా విచారిస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన సెయింట్ జోసెఫ్ విద్యార్థులు



పెదకాకాని మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెదకాకానిలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థులు నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ పోటీలలో రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించారు ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాలపై అవగాహన కోసం అన్ని రకాల పోటీలలో భాగస్వాములను చేయటం జరుగుతుందని తెలిపారు అందులో భాగంగా మినిస్ట్రీ ఆఫ్ పవర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ వీక్ నందు జరిగిన షార్ట్ వీడియో కాంపిటేషన్ నందు సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులకు ప్రథమ బహుమతి వచ్చిందని తెలిపారు బహుమతి కింద 20 వేల రూపాయల నగదును నిర్వాహకులు బహుకరించినట్లు ఆమె తెలిపారు ఈ పోటీలలో పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న నాగ భార్గవి స్నేహిత సాయి హర్తిక్ హదాస్ రాజ్ సోహెబ్ అనుగుణ నవ్య లు పాల్గొన్నారు అని తెలిపారు పోటీలలో ప్రథమ బహుమతి పొందిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ రెజినా మేరీ ప్రిన్సిపల్ సిస్టర్ సంధ్యారాణిలు అభినందించారు. పోటీ అత్యంత ప్రథమ ప్రతిభ కనబరిచి అత్యంత ప్రతిభ కనబరిచి Ministry of Power, Govt. of India, pú ,,Þú National En- ergy Conservation Week జరుపగా, దీనిలో భాగంగా జరిగిన షార్ట్ వీడియో కాంపిటీషన్ నం దు సెయింట్ జోసఫ్స్ హైస్కూలు (సి.బి.యస్.సి) పెదకాకాని విదార్థులకు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి మరియు రు. 20,000/- నగదు బహుమతిని కైవసం చేసుకొన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ సంధ్యారాణి, కరెస్పాండెంట్ రెజీనా మేరి విద్యార్థులను, తర్ఫీదునిచ్చిన పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను అభినందించారు. అలాగే ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఏసీబీ ఎస్పీగా మహేష్



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: ఏసీబీ ఎస్పీగా డిఎన్ మహేష్ నియమితులైనారు. గుంటూరు సెబ్ ఏఎస్పీగా పనిచేస్తున్న ఆయనకు ఇటీవల ఎస్పీగా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా విజయవాడ ఏసిబి ప్రధాన కార్యాలయంలో మహేష్ బాధ్యతలు చేపట్టనున్నారు. 20 మే 2022న మహేష్ గుంటూరు సెబ్ కార్యాలయంలో ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు జిల్లా పరిధిలో అక్రమ మద్య%శీ%, గంజాయి, మత్తు పదార్థాలు నిర్మూలనకు నిష్పక్షపాతంగా కృషి చేశారు. విధి నిర్వహణలో అలసత్వం వహించిన పలువురు సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు ఆయన వెనుకాడ లేదు. నిజాయితీ కలిగిన అధికారిగా పేరు గడించడంతో అతి కీలకమైన ఏసీబీకి ఆయన్ని కేటాయిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేయటం గమనార్హం. నిష్పక్షపాతంగా పనిచేసే అధికారులకు ఎల్లప్పుడూ ఉన్నతాధికారుల వద్ద తగిన గుర్తింపు ఉంటుందని చెప్పటానికి మహేష్ ఒక ఉదాహరణగా చెప్పవచ్చు.



## క్రీడల ద్వారా విద్యార్థులకు మంచి గుర్తింపు

### ఏఎన్నార్ కళాశాలలో కృష్ణా యూనివర్శిటీ చేస్ పోటీలను ప్రారంభించిన డీఎస్పీ శ్రీకాంత్

**గుడివాడ, మేజర్ న్యూస్:** క్రీడల్లోనూ మంచిగా రాణించి విద్యార్థులు గుర్తింపు పొందడంతో పాటు, జీవితాన్ని అందంగా మలుచుకోవచ్చని డీఎస్పీ శ్రీకాంత్ సూచించారు. కృష్ణా యూనివర్శిటీ తరుపున గుడివాడ ఏఎన్నార్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్ కాలేజియేట్ యువతీ, యువకుల చేస్ టోర్నమెంట్ పోటీలను డీఎస్పీ బుధవారం ప్రారంభించారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు యూనివర్శిటీ పరిధిలోని 12కళాశాలల నుంచి వచ్చిన యువతీ, యువకులను ఉద్దేశించి డీఎస్పీ మాట్లాడారు. చదువుతో పాటు క్రీడలకూ విద్యార్థులు ప్రాధాన్యత ఇచ్చి ఉన్నతస్థికి చేరుకోవచ్చన్నారు. మారకద్రవ్యాల ప్రభావమూ యువతను పెడదోవ పట్టిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. యువత సన్మార్గంలో ప్రయనించినప్పుడే సమాజం బాగుప డుతుందన్నారు. ఈ సందర్భంగా బీకాం విద్యార్థిని కె చందు ప్రదర్శించిన యోగాసనాలకు డీఎస్పీ మంత్రమగ్ధులై రూ. 5వేలు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పీజేఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శివనాథ్, కళాశాల పాలకవర్గ అధ్యక్షులు ఎల్ఆర్కే ప్రసాద్, కార్యదర్శి మరియు కరస్పాండెంట్ అప్పారావు, ఫిజికల్ డైరెక్టర్ వీర్ల గోపి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రూప్-1, గ్రూప్-2 శిక్షణ అధ్యాపకుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ పరిధిలో విజయవాడలోని బీసీ స్టడీ సర్కిల్‌లో ఏపీపీఎస్సీ గ్రూప్-1, గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న వారికి శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన అధ్యాపకులు ఈ నెల 21వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఓ ప్రకటనలో తెలిపారు. గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఉచిత శిక్షణ ఇచ్చేందుకు నిర్ణయించడం జరిగిందని.. విజయవాడ బీసీ స్టడీసర్కిల్‌లో కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన అభ్యర్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. గ్రూప్-1కు 60 మంది, గ్రూప్-2కు 100 మంది అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ ఇచ్చేందుకు పోస్ట్ గ్రాడ్యుయేట్ అర్హత ఉన్న, గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షలకు శిక్షణ ఇవ్వడంలో అయిదేళ్ల అనుభవమున్న అధ్యాపకుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 21వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన వారిని ఎంపిక కమిటీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన అధ్యాపకులు తమ బయోడేటా, అనుభవం సర్టిఫికెట్‌తో పాటు దరఖాస్తులను ఈ నెల 21వ తేదీలోగా సంచాలకులు, బీసీ స్టడీ సర్కిల్, డోర్ నెం. 74-2-1/5, అశోక్ నగర్, రోడ్ నెం-8, పండరీపురం, విజయవాడ వారి కార్యాలయంలో సమర్పించాలని, ఇతర వివరాలకు స్టడీసర్కిల్ ఫోన్ నంబర్లకు (9505094349/ 9966849937) ఫోన్ చేయాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు.

## ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు 2023 దక్కించుకున్న విజయవాడ నగరపాలక సంస్థ

### ఇంధనం పొదుపులో విజయవాడ నగరపాలక సంస్థకు స్వర్ణం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ ఎనర్జీ డిపార్ట్మెంట్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు 2023 లో ఇంధన సంరక్షణ మరియు అందుబాటులో ఉన్న శక్తిని సమర్థవంతంగా వినియోగించుకోవడంలో విజయవాడ నగరపాలక సంస్థ అద్భుతమైన పనితీరుకు స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు 2023లో ప్రథమ స్థానం (స్వర్ణం) దక్కింది. బుధవారం ఉదయం హోటల్ వివాంత, బందర్ రోడ్, విజయవాడ లో జరిగిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు 2023 కార్యక్రమం లో విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గారి ఆదేశాల మేరకు అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) కే సత్యవతి, చీఫ్ సివిల్ ఇంజనీర్ ఎం ప్రభాకర్ రావు మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర రెడ్డి అవార్డు ను ఏపీ జెన్కో మానేజింగ్ డైరెక్టర్, జేఎండీ ఏపీ ట్రాన్స్కో కేవీఎన్ చక్రధర్ బాబు చేతుల మీదుగా అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు 2023, మొత్తం 3 కేటగిరీలో నిర్వహించారు. మొదటిది ఇండస్ట్రీస్ రెండోది బిల్డింగ్స్ మూడోది ఇన్స్టిట్యూషన్స్. విజయవాడ నగరపాలక సంస్థకు యు.ఎల్.బి క్యాటగిరిలో( సబ్ క్యాటగిరి 7) స్వర్ణం దక్కించుకుంది.

# సజావుగా డా. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ






### 605 సచివాలయాల పరిధిలో 5,36,592 కార్డుల పంపిణీకి కృషి

### ప్రజాప్రతినిధుల సమన్వయం, సహకారంతో ముందుకు సాగుతున్న బృహత్తర కార్యక్రమం

### ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ :** ప్రజలకు ఆరోగ్య భద్రతను హక్కుగా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలు, మధ్యతరగతి ప్రజలకు రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించేందుకు ఉద్దేశించిన డా. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ ప్రక్రియ జిల్లాలో సజావుగా సాగుతోందని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. డా. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కింద రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం, ప్రతి ఇంటికీ వెళ్లి ఆరోగ్యశ్రీపై మరింత అవగాహన కల్పిస్తూ.. కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సోమవారం ప్రారంభించిన అనంతరం జిల్లాలో గ్రామ, వార్డు సచివాలయ పరిధిలోని లబ్ధిదారులకు కార్డులను పంపిణీని ప్రారంభించి కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గాల్లో స్థానిక శాసనసభ్యులు స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాలను ప్రారంభించినట్లు వెల్లడించారు. వాలంటీర్ల ద్వారా ఈ-కేవైసీ ఆధారంగా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో కార్డుల పంపిణీ జరుగుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం డా. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్సల సంఖ్యను 3,257కు నెట్‌వర్క్ ఆసుపత్రుల సంఖ్యను 2,513కు పెంచడం జరిగిందని.. ఈ బృహత్తర కార్యక్రమంపై ప్రజలకు క్షేత్రస్థాయి బృందాలు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేందుకు వీలుకల్పించే యాప్‌ను డౌన్‌లోడు చేసుకునేందుకు సిబ్బంది సహకరిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన వీడియో సందేశం ద్వారా కూడా ఏఎన్ఎంలు, ఆశాలు, వాలంటీర్లు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 605 సచివాలయాల పరిధిలో 5,36,592 కార్డుల పంపిణీ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసి ముఖ్యమంత్రి మార్గదర్శకాలు, దార్శనికతకు అనుగుణంగా ప్రజాప్రతినిధులతో సమన్వయం, సహకారంతో పథకం అమల్లో జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్‌టీఆర్ జిల్లాలో మొత్తం 79 నెట్‌వర్క్ ఆసుపత్రులు ఉన్నాయని కలెక్టర్ ఎస్.డిల్లీరావు వెల్లడించారు. 2024, జనవరి 1 నుంచి ప్రారంభంకానున్న జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమంపైనా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.







# ఆడుదాం ఆంధ్రా క్రీడోత్సవాల విజయవంతానికి సమష్టి కృషి



### ఈ నెల 26 నుంచి ఫిబ్రవరి 10 వరకు పోటీల నిర్వహణ

### ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 26 నుంచి ఫిబ్రవరి 10వరకు నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా క్రీడోత్సవాన్ని సమష్టి కృషితో విజయవంతం చేసేందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, క్రీడాభివృద్ధి అధికారులు, స్పోర్ట్స్ అంబాసిడర్స్‌తో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీకి జిల్లా కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి కలెక్టర్ ఎస్.డిల్లీరావు.. విజయవాడ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డీఎస్‌డీవో అజీజ్, జిల్లా స్పోర్ట్స్ అంబాసిడర్లు అనూష (సాఫ్ట్ టెన్నిస్), అబ్దుల్ రజాక్ (ఫుట్‌బాల్)లతో కలిసి హాజరయ్యారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడాన్ని జీవనశైలిలో భాగంగా చేసుకునేం దుకు, మట్టిలో మాణిక్యాలను వెలికితీసి ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా క్రీడోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అనుసరించాల్సిన కార్యాచరణపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పోటీలు నిర్వహించి క్రీడా ప్రతిభను వెలికితీసి.. వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల దిశగా ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. జిల్లాలోని 605 సచివాలయాల పరిధిలో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ క్రీడలతో పాటు స్థానిక ప్రాధాన్యమున్న క్రీడలకు సంబంధించిన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి క్రీడాకారుల రిజిస్ట్రేషన్, మైదానాల ఎంపిక, టీమ్ ఫార్మేషన్, స్పోర్ట్స్ కిట్ల పంపిణీ తదితర ప్రక్రియను సజావుగా చేపట్టినట్లు వెల్లడించారు. గ్రామ, వార్డు స్థాయిలో క్రీడా పోటీలపై ప్రత్యేక అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. క్రీడల నిర్వహణకు ప్రత్యేక అధికారులను కూడా నియమించినట్లు తెలిపారు. క్రీడాపోటీలను విజయవంతం చేయడం ద్వారా ఆడుదాం ఆంధ్రాలో జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు ఆదేశించారు.

